సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

హైదరాబాద్
శుక్రవారం 15 ఆగస్టు 2025

Telangana

సంపుటి: 16
పేజీలు: 08
సంచిక: 228
వెల: రూ.2:00


## కాశ్మీర్‌కు ప్రత్యేకహోదా
# పునరుద్ధరణ

- ప్రభుత్వం స్పందన కోసం ఎదురుచూపు
- సుప్రీంలో విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్

న్యూఢిల్లీ,ఆగస్ట్14(సాక్ష్యం): జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించటంపై సుప్రీం కోర్టు స్పందించింది. దేశ అత్యున్నత న్యాయస్థానం ఏప్రిల్ నెలలో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ప్రస్తావించింది. ఉగ్రదాడిని, మిగతా 5 లో..







# సంపాదకీయం

## ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది !

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇప్పటికీ ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇప్పటికీ ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఇప్పుడు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధనం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి తిరుగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే.. ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకులు అసమర్థులగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలకు ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇవాళే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అసమర్థతను, ఎన్నికల్లో జరుగుతున్న లోపభూయిష్ట విధానాలను చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలైతే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డి కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలను దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘానిది ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షికమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల ప్రక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఈవీఎం మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అవసరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల ప్రక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిఉంది. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇవి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కదిద్దుకుంటూ టానే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రమైనవిగా ఎదురౌతున్నాయి. ఇది ఎన్నికల కమిషన్ నిష్పక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్వస్థంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను లేవనెత్తుతుంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిటేషన్ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా ప్రక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎం ట్యాంపరింగ్ కల్పితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరిచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికల లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నారు. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగం ప్రభావం భారత ప్రజాస్వామ్య ప్రక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా ముందుగ సాధించగలం.

## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

మూడవపేజీ తరువాయి..

గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుంటున్నారు. వారి గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ-వీసీ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి ఒచ్చిన ఆలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ- ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్ కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు- కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అధ్యర్యుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# కాశ్మీర్‌లో భారీ క్లౌడ్ బరస్ట్

మూడవపేజీ తరువాయి..

సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ-కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా 12 మంది మరణించడంపై ఆయన దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది. ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు-చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. కిశ్త్‌వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళుతుంటారు. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ చోసిటీ-లో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు- చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు-చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు- అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు. రెండు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీ-కి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు-చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్-స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు- చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

# టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం

మూడవపేజీ తరువాయి..

పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు- పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్లు కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే



సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు-తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ -2 ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి ఇందిర, ఏఐజి రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

## సింగపూర్ తెలుగు సభలకు కేటీఆర్‌కు ఆహ్వానం

మూడవపేజీ తరువాయి..

బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారికంగా లేఖ రాశారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం సింగపూర్ తెలుగు సమాజం కృషి చేస్తుందని శ్రీనివాసరెడ్డి ఆ లేఖలో తెలిపారు. సింగపూర్‌లో ఉండే తెలుగు ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ వారసత్వానికి ప్రతినిధి అయిన కేటీ-ఆర్ రాక సింగపూర్ తెలుగు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని తమ సంస్థకు గౌరవం ఇవ్వాల్సిందిగా ఆయన కేటీఆర్‌ను కోరారు.

## రాహుల్‌ను విమర్శించే అర్హత లేదు

హైదరాబాద్ ,ఆగస్ట్14(సాక్ష్యం): రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత రఘునందన్ రావుకు లేదని, బిఆర్‌ఎస్ సహకారంతో ఎంపిగా గెలిచి హరీష్‌రావుతో ఒప్పందం చేసుకొని రఘునందన్ రావు మెదక్ ఎంపి అయ్యారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఓ ప్రకటనలో ఆరోపించారు. నక్కకు నాగలోకానికి ఉన్న తేడా రఘునందన్ రావు, రాహుల్ గాంధీకి ఉందని ఆయన అన్నారు. పెద్ద వాళ్లపైన మాట్లాడితే పెద్ద వాడివి అయిపోతానని



రఘునందన్ రావు అనుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రఘునందన్ రావుకు అంత సీన్ లేదని, రఘునందన్ రావుకు బిజెపిలో అంత బేస్ లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము రఘునందన్ రావుకు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నిస్తుంటే రఘునందన్ రావు ఎందుకు ఉలిక్కి పడుతున్నారని ఆయన ప్రశ్నించారు.


**Canara Bank** — A Government of India Undertaking — సిండికేట్ Syndicate

**ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)**
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/A,
ప్లాట్ నం. 85, రైల్ నిలయం పక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం: 040-27725283

Ref: 2752/REC/REDM/HYMALABO/13(8)/ARMB/2025 Date: 07-07-2025

**సెక్షన్ 13 (8) కింద రుణగ్రహీత/ హామీదారులు/తనఖాదారునికి విమోచన నోటీసు:**

| | |
|---|---|
| **M/S హైమావతి లాబొరేటరీస్,** ప్రొ: శ్రీ కె యశ్వంత్ సరోజ్ చౌదరి, ప్లాట్ నం. 26/బి బయోటెక్ పార్క్, ఫేజ్ 3, కరకపట్ల, ములుగు మండలం, సిద్దిపేట్-506343 | **లేట్ శ్రీమతి కుంభ హైమావతి** భర్త లేట్ కె రంగా రావు, 28-194 (పాత) 19-1-71, దార వారి రైస్‌మిల్ రోడ్, జంగారెడ్డిగూడెం, వెస్ట్ గోదావరి జిల్లా-534447 |
| **కె యశ్వంత్ సరోజ్ చౌదరి (కుంభ హైమావతి యొక్క చట్ట వారసులు),** తండ్రి లేట్ కె రంగారావు, 28-194 (పాత) 19-1-71, దార వారి రైస్‌మిల్ రోడ్, జంగారెడ్డిగూడెం, వెస్ట్ గోదావరి జిల్లా-534447 | **కుంభ యోగేష్ భూషణ్ చౌదరి (కుంభ హైమావతి యొక్క చట్ట వారసులు),** తండ్రి లేట్ కె రంగారావు, 28-194 (పాత) 19-1-71, దార వారి రైస్‌మిల్ రోడ్, జంగారెడ్డిగూడెం, వెస్ట్ గోదావరి జిల్లా-534447 |

డియర్ సర్/మేడమ్,
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"గా సూచిస్తారు)లోని సెక్షన్ 13 (8) కింద విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.**

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్ (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా పేర్కొనబడతారు) చట్టం కింద నియమించబడిన అధీకృత అధికారిగా సర్ఫేసీ రూల్స్‌లోని సెక్షన్ 13(8)తో చదవబడిన రూల్ 8(6) క్రింద మీ అందరికి ఈ నోటీసును జారీ చేస్తున్నాము.
**మీ అందరికీ తెలిసినట్లుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద రుణగ్రహీతలకు M/s హైమావతి లాబొరేటరీస్, (రుణగ్రహీతలు & తనఖాదారులు) (పైన పేర్కొన్న పేర్లు) రూ. 1,20,47,799.15/- (రూపాయలు ఒక కోటి ఇరవై లక్షల నలభై ఏడు వేల ఏడు వందల తొంభై తొమ్మిది మరియు పదిహేను పైసలు మాత్రమే) మరియు దానిపై పేర్కొన్న వడ్డీని నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలని కోరుతూ 04.01.2024న డిమాండ్ నోటీసులను జారీ చేశారు.**
రుణగ్రహీతలు / సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన పేర్కొన్న పేర్లు) పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **చట్టంలోని సెక్షన్ 13(4) కింద అధీకృత అధికారి 03.08.2024 నాటి స్వాధీన నోటీసులో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను సింబాలిక్/భౌతిక స్వాధీనపరుచుకున్నారు. ఇంకా, చెప్పబడిన సింబాలిక్/భౌతిక స్వాధీన నోటీసును ప్రజాశక్తి (వెస్ట్ గోదావరి), విజయ క్రాంతి (సిద్దిపేట్) (తెలుగు) & ఇండియన్ మెయిల్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో 09.08.2024న ప్రచురించడం జరిగింది.**
SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలను SARFAESI నియమాలలోని నియమం 8(6) తో చదవడానికి అనుగుణంగా, మీ అందరికీ ఈ నోటీసు అందిన 30 రోజులలోపు, సెక్యూర్డ్ క్రెడిటార్ ఆధీనంలో ఉన్న క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మరియు తిరిగి పొందేందుకు చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. **30.06.2025 నాటికి రూ. 1,41,36,424.79 /- (రూపాయలు ఒక కోటి నలభై ఒక లక్షల ముప్పై ఆరు వేల నాలుగు వందల ఇరవై నాలుగు మరియు డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలను పూర్తిగా చెల్లించాలి. లేని పక్షంలో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడానికి చట్టం కింద అమ్మకపు నోటీసు క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదానిని పేర్కొంటూ వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది.
**I. ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా, లేదా ii. ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా, లేదా iii. ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా,** లేదా iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడే తేదీకి ముందు ఎప్పుడైనా మీరు సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు, లేకుంటే చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది.

(సెక్యూరిటీ అసెట్స్ వివరాలు)

| స్థిరాస్తి | టైటిల్ హోల్డర్ పేరు |
|---|---|
| పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం గ్రామం & మున్సిపాలిటీ, దారవారి రైస్‌మిల్ స్ట్రీట్ వద్ద సర్వే నం. 340లో విస్తీర్ణం 300 చ.గజాలలోని ఇం.నం. 17-13-424 (పాత డోర్ నం. 19-01-71) యొక్క యావత్తు. సరిహద్దుగా: **ఉత్తరం: కత్తుల విజయలక్ష్మి, దక్షిణం: 60 ఫీట్ల పంచాయతీ రోడ్, తూర్పు: 45 ఫీట్ల పంచాయతీ రోడ్, పడమర: 45 కొంకల దుర్గారావు మరియు ఇతరులు** | కె హైమావతి |

ఇది సబ్జెక్ట్ చట్టం / లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు భంగం కలిగించదు.
తేదీ: 07-07-2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**Canara Bank** — A Government of India Undertaking — సిండికేట్ Syndicate

**ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)**
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/A,
ప్లాట్ నం. 85, రైల్ నిలయం పక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం: 040-27725283

Ref: 2752/REC/REDM/GWP/13(8)/ARMB/2025 Date: 09-07-2025

**సెక్షన్ 13 (8) కింద రుణగ్రహీత/ హామీదారులు/తనఖాదారునికి విమోచన నోటీసు:**

| | |
|---|---|
| **M/S. గాయత్రి వాటర్ ప్లాంట్** ప్రొ. శ్రీమతి బదావత్ విజయ, భర్త బి కిషన్ నాయక్, డోర్ నం. 1-2, ధన్‌సింగ్ తండా, రామన్నగూడెం, ముంగిమడుగు, వరంగల్-506324 | **శ్రీ బదావత్ కిషన్** తండ్రి బి వెంకట్రాం, డోర్ నం. 1-2, ధన్‌సింగ్ తండా, రామన్నగూడెం, ముంగిమడుగు, వరంగల్-506324 |

డియర్ సర్/మేడమ్,
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"గా సూచిస్తారు)లోని సెక్షన్ 13 (8) కింద విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.**

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్ (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా పేర్కొనబడతారు) చట్టం కింద నియమించబడిన అధీకృత అధికారిగా సర్ఫేసీ రూల్స్‌లోని సెక్షన్ 13(8)తో చదవబడిన రూల్ 8(6) క్రింద మీ అందరికి ఈ నోటీసును జారీ చేస్తున్నాము.
**మీ అందరికీ తెలిసినట్లుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద రుణగ్రహీతలకు M/s గాయత్రి వాటర్ ప్లాంట్ (రుణగ్రహీతలు & తనఖాదారులు) (పైన పేర్కొన్న పేర్లు) రూ. 1,42,54,309/- (రూపాయలు ఒక కోటి నలభై రెండు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల తొమ్మిది మాత్రమే) మరియు దానిపై పేర్కొన్న వడ్డీని నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలని కోరుతూ 23.01.2023న డిమాండ్ నోటీసులను జారీ చేశారు.**
రుణగ్రహీతలు / సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన పేర్కొన్న పేర్లు) పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **చట్టంలోని సెక్షన్ 13(4) కింద అధీకృత అధికారి 04.11.2023 నాటి స్వాధీన నోటీసులో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను సింబాలిక్/భౌతిక స్వాధీనపరుచుకున్నారు. ఇంకా, చెప్పబడిన సింబాలిక్/భౌతిక స్వాధీన నోటీసును నమస్తే తెలంగాణ (తెలుగు) మరియు తెలంగాణ టైమ్స్(ఇంగ్లీష్) వార్తాపత్రికలలో 05.11.2023న ప్రచురించడం జరిగింది.**
SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలను SARFAESI నియమాలలోని నియమం 8(6) తో చదవడానికి అనుగుణంగా, మీ అందరికీ ఈ నోటీసు అందిన 30 రోజులలోపు, సెక్యూర్డ్ క్రెడిటార్ ఆధీనంలో ఉన్న క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మరియు తిరిగి పొందేందుకు చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. **30.06.2025 నాటికి రూ. 1,67,17,078.03 /- (ఒక కోటి అరవై ఏడు లక్షల పదిహేడు వేల డెబ్బై ఎనిమిది మరియు మూడు పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలను పూర్తిగా చెల్లించాలి. లేని పక్షంలో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడానికి చట్టం కింద అమ్మకపు నోటీసు క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదానిని పేర్కొంటూ వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది.
**I. ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా, లేదా ii. ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా, లేదా iii. ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా,** లేదా iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడే తేదీకి ముందు ఎప్పుడైనా మీరు సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు, లేకుంటే చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది.

(సెక్యూరిటీ అసెట్స్ వివరాలు)

మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్, బీరప్ప నగర్ వద్ద సర్వే నం. 5/83లోని విస్తీర్ణం 238 చ.గజాలలో ఇం.నం. 3-114/2 (పాత) ఇం.నం. 3-800004 (కొత్త)లోని ల్యాండ్ & బిల్డింగ్ జి+2 యొక్క యావత్తు. సరిహద్దు: **ఉత్తరం: జటోత్ అమర్‌సింగ్ ప్లాట్, దక్షిణం: బదావత్ కిషన్ ప్లాట్, తూర్పు: గంధే శ్రీధర్ ప్లాట్, పడమర: ప్రతిపాదిత 20 ఫీట్ వైడ్ రోడ్.**

ఇది సబ్జెక్ట్ చట్టం / లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు భంగం కలిగించదు.
తేదీ: 09-07-2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**Canara Bank** — A Government of India Undertaking — సిండికేట్ Syndicate

**ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)**
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/A,
ప్లాట్ నం. 85, రైల్ నిలయం పక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం: 040-27725283

Ref: 2752/REC/REDM/HYMALABO/13(8)/ARMB/2025 Date: 09-07-2025

**సెక్షన్ 13 (8) కింద రుణగ్రహీత/ హామీదారులు/తనఖాదారునికి విమోచన నోటీసు:**

| | |
|---|---|
| **M/S బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్** ప్రొప్రైటర్: శ్రీమతి ఆలపాటి రేణుకా దేవి, భర్త మడమంచి రమేష్ బాబు, 1442, ఫ్లాట్ నం. 01, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ రామ అపార్ట్‌మెంట్స్, నెహ్రూనగర్, యెలహంక ఓల్డ్ టౌన్ బెంగళూరు-560064 | **M/S బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్** ప్రొప్రైటర్: శ్రీమతి ఆలపాటి రేణుకా దేవి, భర్త మడమంచి రమేష్ బాబు, మునిసిపల్ సాలిడ్ వేస్ట్ ప్లాంట్, తిరుమల, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517504 |
| **M/S బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్ ప్రొప్రైటర్: శ్రీమతి ఆలపాటి రేణుకా దేవి భర్త శ్రీ మడమంచి రమేష్ బాబు,** 16839, బి-టైప్ క్వార్టర్స్, తిరుమల, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517504 | **M/S బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్ ప్రొప్రైటర్: శ్రీమతి ఆలపాటి రేణుకా దేవి భర్త శ్రీ మడమంచి రమేష్ బాబు,** ఫ్లాట్ నం. జి2, ఎమరాల్డ్ జె-బ్లాక్, రెయిన్‌బో విస్టాస్, రాక్ గార్డెన్, సైబర్ సిటీ, గ్రీన్‌హిల్స్ రోడ్ మూసాపేట్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500018 |
| **శ్రీ మడమంచి రమేష్ బాబు,** తండ్రి ఎస్‌హెచ్. వీరయ్య డి నం: 379, పెదపలకలూరు, ఫ్లాట్ నం. 402, 3వ అంతస్తు, "శ్రీ సాయి లక్ష్మి టవర్స్" పద్మిని కృష్ణ కళ్యాణ మ్యాన్ పెదపలకలూరు రోడ్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522004 | **శ్రీ మడమంచి రమేష్ బాబు,** తండ్రి ఎస్‌హెచ్. వీరయ్య ఫ్లాట్ నం. జి2, ఎమరాల్డ్ జె-బ్లాక్, రెయిన్‌బో విస్టాస్, రాక్ గార్డెన్, సైబర్ సిటీ, గ్రీన్‌హిల్స్ రోడ్ మూసాపేట్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500018 |

డియర్ సర్/మేడమ్,
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"గా సూచిస్తారు)లోని సెక్షన్ 13 (8) కింద విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.**

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్ (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా పేర్కొనబడతారు) చట్టం కింద నియమించబడిన అధీకృత అధికారిగా సర్ఫేసీ రూల్స్‌లోని సెక్షన్ 13(8)తో చదవబడిన రూల్ 8(6) క్రింద మీ అందరికి ఈ నోటీసును జారీ చేస్తున్నాము.
**మీ అందరికీ తెలిసినట్లుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద రుణగ్రహీతలకు M/s బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్ (రుణగ్రహీతలు & తనఖాదారులు) (పైన పేర్కొన్న పేర్లు) రూ. 1,07,33,827/- (రూపాయలు ఒక కోటి ఏడు లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల ఇరవై ఏడు మాత్రమే) మరియు దానిపై పేర్కొన్న వడ్డీని నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలని కోరుతూ 01.06.2024న డిమాండ్ నోటీసులను జారీ చేశారు.**
రుణగ్రహీతలు / సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన పేర్కొన్న పేర్లు) పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **చట్టంలోని సెక్షన్ 13(4) కింద అధీకృత అధికారి 19.08.2024 నాటి స్వాధీన నోటీసులో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను సింబాలిక్/భౌతిక స్వాధీనపరుచుకున్నారు. ఇంకా, చెప్పబడిన సింబాలిక్/భౌతిక స్వాధీన నోటీసును మన తెలంగాణ, ఆంధ్రప్రభ (తెలుగు) మరియు బిజినెస్ స్టాండర్డ్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో 21.08.2024న ప్రచురించడం జరిగింది.**
SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలను SARFAESI నియమాలలోని నియమం 8(6) తో చదవడానికి అనుగుణంగా, మీ అందరికీ ఈ నోటీసు అందిన 30 రోజులలోపు, సెక్యూర్డ్ క్రెడిటార్ ఆధీనంలో ఉన్న క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మరియు తిరిగి పొందేందుకు చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. **30.06.2025 నాటికి రూ. 1,25,65,244.83 /- (రూపాయలు ఒక కోటి ఇరవై ఐదు లక్షల అరవై ఐదు వేల రెండు వందల నలభై నాలుగు మరియు ఎనభై మూడు పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలను పూర్తిగా చెల్లించాలి. లేని పక్షంలో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడానికి చట్టం కింద అమ్మకపు నోటీసు క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదానిని పేర్కొంటూ వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది.
**I. ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా, లేదా ii. ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా, లేదా iii. ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా,** లేదా iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడే తేదీకి ముందు ఎప్పుడైనా మీరు సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు, లేకుంటే చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది.

(సెక్యూరిటీ అసెట్స్ వివరాలు)

గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప-జిల్లా, పెదపలకలూరు గ్రామ పంచాయతీ ఏరియా, గుంటూరు న్యూ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పెదపలకలూరు గ్రామం డి.నం.379, 3వ అంతస్తులో ఫ్లాట్ నెం. 402.ఎక.59-35 సెంట్ల నుండి 946 చదరపు గజాల స్థలంలో 40-84 చదరపు గజాలు ఇతరులకు అమ్మబడింది మరియు సరిహద్దులు దాటడానికి 17.16 చదరపు గజాలు మిగిలి ఉన్నాయి, ఇప్పటికీ 888 చదరపు గజాలు ఉంది. పేర్కొన్న షెడ్యూల్ సైట్‌లో, పేర్కొనబడని, విభజించలేని వాటా 44-4 చదరపు గజాలు లేదా 37-12 చదరపు మీటర్ల స్థలం, "శ్రీ సాయి లక్ష్మీ టవర్స్"లో 1155 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా) యొక్క యావత్తు.

| సైట్ యొక్క సరిహద్దులు | ఫ్లాట్ యొక్క సరిహద్దులు |
|---|---|
| **తూర్పు: ఆలపాటి నోముల రావు మిగిలిన సైట్, 72 ఫీట్, దక్షిణం: 30 ఫీట్ వైడ్ రోడ్, 111 ఫీట్ పడమర: ప్లాట్ నం. 11 సైట్, 72 ఫీట్ ఉత్తరం: ప్లాట్ నం. 7 సైట్-50 ఫీట్, చిన్నం శారదా దేవి సైట్ - 6 ఫీట్ మొత్తం, 111 ఫీట్** | **తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఫ్లాట్ & ఫ్లాట్ నం. 401 మధ్య ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం, ఓపెన్ టు స్కై** |

ఇది సబ్జెక్ట్ చట్టం / లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు భంగం కలిగించదు.
తేదీ: 09-07-2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
శుక్రవారం 15 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 228
పేజీలు: 08 | వెల: రూ.2:00



## సిఎం రేవంత్‌తో అందెశ్రీ, రాహుల్ సిప్లిగంజ్ భేటీ

హైదరాబాద్,ఆగస్ట్14(సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్.÷-లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.



## సింగపూర్ తెలుగు సభలకు కేటీఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,ఆగస్ట్14(సాక్ష్యం): సింగపూర్‌లోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం' తన స్వర్ణోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన అతిథిగా ఆహ్వానించింది. ఆగస్టు 31వ తేదీన మెరీనా బే సాండ్స్ సింగపూర్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు

మిగతా 2 లో..

# కాశ్మీర్‌లో భారీ క్లౌడ్ బరస్ట్
# 46మంది మృత్యువాత

- భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు
- సహాయక చర్యలకు తిగిన ఎన్‌డిఆర్ఎఫ్ దళాలు
- 167మందిని కాపాడిన సహాయక సిబ్బంది
- 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి
- మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం

జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ- గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 46 మంది మృత్యువాత పడ్డారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటన్నారు. మేఘ విస్ఫోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదలతో 38 మంది మరణించారు. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు.

శ్రీనగర్,ఆగస్ట్14(సాక్ష్యం): మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉ ఒడడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 70 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు- చేసుకున్న పరిణామాలపై గవర్నర్,

మిగతా 2 లో..



## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

- ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం
- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం.. బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,ఆగస్ట్14(సాక్ష్యం): స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని,



మిగతా 4 లో..

## ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

- తొలంగించిన 65లక్షల పేర్లను ప్రచురించండి
- మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి
- 19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి. 22 నాటికి మాకు ఇవ్వండి
- బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ
- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం



న్యూఢిల్లీ,ఆగస్ట్14(సాక్ష్యం): ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో

మిగతా 5 లో..



## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

### మైనర్ బాలికపై అత్యాచారం, హత్య కేసులో ఉరిశిక్ష

నల్గొండ,ఆగస్ట్14(సాక్ష్యం): నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన

మిగతా 5 లో..

# టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం

### తొలిదశలో టూరిజం శాఖకు 80 మంది పోలీసుల కేటాయింపు

### పోలీస్ శాఖ, టూరిజంల మధ్య సమన్వయ సమావేశంలో డిజిపి

హైదరాబాద్,ఆగస్ట్14(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్టు- రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడించారు. తెలంగాణ టూరిజం శాఖ, పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎం.డి వి.క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... తొలిదశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్

మిగతా 2 లో..

### భారీ వర్షాలతో జంటనగర జలాశయాలకు
# జలకళ

- మూసీకి వరదతో ప్రమాదకరంగా పలుప్రాంతాలు
- నీట మునిగిన పురానాపూల్ స్మశాన వాటిక



హైదరాబాద్,ఆగస్ట్14(సాక్ష్యం): భారీ వర్షాలకు హైదరాబాద్‌లోని జలాశయాలు నిండుకుండలా మారాయి. జంట నగరాలకు తాగు నీరు అందించే హిమాయత్ సాగర్ జలకళను సంతరించుకుంది. జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో 9 గేట్ల ద్వారా నీటిని దిగువకు

మిగతా 5 లో..

## ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

- రాయబరేలిలో రాజీనామాచేసి పోటీ చేసే దమ్ముందా?
- అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు
- అఖిలేశ్, డింపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు
- రాహుల్‌పై మండిపడ్డ ఎంపి రఘునందన్



హైదరాబాద్,ఆగస్ట్14(సాక్ష్యం): దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు-. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా

మిగతా 5 లో..

## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

- డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం
- ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పందం

హైదరాబాద్,ఆగస్ట్14(సాక్ష్యం): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ-, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ- ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ-రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉ ఒడాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా

మిగతా 2 లో..

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కేటీఆర్, హరీష్ రావు

వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు- దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు.

హైదరాబాద్,ఆగస్ట్14(సాక్ష్యం): జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉ ఒటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉ ద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి

మిగతా 4 లో..



## రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ బెయిల్ రద్దు

- సుప్రీం తీర్పుతో దర్వన్, పవిత్ర గౌడ్‌ల అరెస్ట్
- హైకోర్టు బెయిల్ తీర్పును కొట్టేసిన సుప్రీం
- ఇలాంటి కేసుల్లో బెయిల్ సరికాదన్న ధర్మాసనం

న్యూఢిల్లీ,ఆగస్ట్14(సాక్ష్యం): రేణుకాస్వామి (33) హత్య కేసులో నిందితులైన నటుడు దర్శన్ నటి పవిత్రా గౌడ్‌కు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ఈ కేసులో నిందితుల బెయిల్ రద్దు చేస్తూ తీర్పు వెల్లడించింది. దీంతో అప్రమత్తమైన బెంగళూరు పోలీసులు తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే వీరిద్దరినీ అరెస్టు చేశారు. తొలుత పవిత్రా గౌడను ఆమె ఇంట్లోనే కస్టడీలోకి తీసుకోగా.. ఆ తర్వాత దర్శన్‌ను అరెస్టు చేశారు.

మిగతా 5 లో..

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు

ఖానాపురం ఆగష్టు14(సాక్ష్యం న్యూస్ ) :
పేదల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ ఖానాపురం మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగంపేటలో గురువారం కొత్త రేషన్ కార్డులు 30మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎలగందుల రాజు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఒక్క



రేషన్ కార్డు ఇవ్వలేదని, గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కోసం పేద ప్రజలు ఎదురు చూశారన్నారు. ఈ రోజు పేద ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలోనే రేషన్ షాపుల్లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఒక్కటే అని ఆయన స్పష్టం చేశారు. ఆర్థికంగా పేద ప్రజలను బలోపేతం చేయడానికి ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ మీసం రవీందర్, గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాకుడోత్ వెంకటేష్, గ్రామ యూత్ అధ్యక్షుడు బత్తిని రమేష్, దొంతి యువసేన అధ్యక్షుడు, సోషల్ మీడియా కన్వీనర్ ముదురు రవి, మండల నాయకులు మామిడాల ప్రసాద్, బొమ్మరబోయిన ప్రవీణ్, వరంగల్ బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## బట్టల షాప్ లో పనిచేసే కుర్రాడు హిస్పిటల్ లో రోగులతో జన్మదిన వేడుకలు జరుపుకున్నాడు...

నారాయణఖేడ్ ఆగష్టు 14( సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ లో ఆసుపత్రి రోగులకు పండ్లు, నీటి బాటిల్స్ పంపిణీ నారాయణఖేడ్‌లోని ఓ బట్టల షాప్‌లో పనిచేసే అనిల్ పటేల్ తన జన్మదినాన్ని సామాజిక సేవా స్ఫూర్తితో ప్రత్యేకంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా, ఆయన నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్‌లో చికిత్స



పొందుతున్న రోగులకు తాజా పండ్లు మరియు నీటి బాటిల్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రోగులకు ఆనందాన్ని, ఆత్మీయతను పంచడంతో పాటు, సమాజంలో దాతృత్వం యొక్క విలువను చాటింది.అనిల్ పటేల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "నా జన్మదినాన్ని సమాజానికి ఏదో ఒక విధంగా ఉపయోగపడేలా జరుపుకోవాలని నిర్ణయించుకున్నాను. ఆసుపత్రిలోని రోగులకు చిన్న సహాయం చేయడం ద్వారా నాకు ఆనందం కలిగింది," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ రమేష్ వారితోపాటు హాస్పిటల్ సిబ్బంది, స్థానికులు కూడా పాల్గొని, అనిల్ పటేల్ యొక్క ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పును తీసుకొస్తాయని, ఇతరులకు స్ఫూర్తినిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

## 100 దేశాల ప్రతినిధులు సందర్శించిన 1400 జనాభా గల పల్లే

వరంగల్ ఆగష్టు14( సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామాన్ని దాదాపు 100 దేశాల ప్రతినిధులు సందర్శించారు. దేశంలో లక్షల పల్లెలున్నా 1400 జనాభా ఉన్న ఈ మారుమూల ఊరు అందరి దృష్టిని ఆకర్షించడానికి కారణం అక్కడి వారి ఐక్యతే అని చెప్పవచ్చు.



గంగదేవిపల్లి 1995లో ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటైంది. బాలవికాస సంస్థ దీన్ని దత్తత తీసుకుని గ్రామాభివృద్ధికి ఎంతో తోడ్పడింది. ఆ సంస్థ చేయూతతో మూడు దశాబ్దాల కిందటే గ్రామంలో రెండు మంచినీటి ట్యాంకులు నిర్మించుకుని స్ఫూర్తిగా నిలిచారు. గ్రామంలోని ఒక్కో సమస్యకు ఒక్కో కమిటీ చొప్పున మొత్తం 26ఏర్పాటు చేసుకున్నారు. వాటి ద్వారా గ్రామంలోని సమస్యలన్నింటినీ పరిష్కరించుకున్నారు. ప్రజల భాగస్వామ్యం , వివిధ కమిటీలతో ఈ పల్లె సాధించిన విజయాలకు 2007లో కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామంగా ప్రకటించింది. 2010లో గూగుల్ సంస్థ జాతీయ స్థాయిలో ప్రకటించిన ఉత్తమ గ్రామాల్లో చోటు దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన సంసద్ ఆదర్శ గ్రామ యోజనకు ఇదే స్ఫూర్తి. తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన అధికారులు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతోపాటు అమెరికా, చైనా, రష్యా, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, శ్రీలంక, పాకిస్థాన్, కంబోడియా తదితర సుమారు వంద దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరై ఈ గ్రామాభివృద్ధిని తెలుసుకుని వెళ్లారు.

## తారా కళాశాలలో హర్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా తార కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు







మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మరియు తెలంగాణ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు తారా కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు.

నేటి యువత మరియు ప్రజలలో దేశభక్తిని పెంపొందించడమే కాకుండా స్వాతంత్ర పోరాటంలో అశువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల శాఖ భారతీయ జెండా విశేషాలు మరియు భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న అమరవీరుల జీవిత చరిత్రలను నేటి యువతకు అందించాలనే ఉద్దేశ్యంతో హర్గర్థిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా తారా కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులలో జాతీయ సమైక్యతను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపినారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు భారతీయ స్వాతంత్ర సమర విశేషాలను జాతీయ జెండాకు సంబంధించిన అంశాలను వివరంగా తెలియజేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యతకు కృషిచేసి భారతదేశాన్ని ఉన్నత స్థాయిలో ఉంచాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఎన్సీసీ క్యాటట్లు పాల్గొన్నారు.

## మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం



**మూడవపేజీ తరువాయి..**
ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ–, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ–ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీ–ఆర్ హితవు పలికారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు.

రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2–6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టు–కుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో –0.93 శాతం ఉంటే.. జూలైలో –0.44 శాతానికి కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

**మూడవపేజీ తరువాయి..**
అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు– హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్య్రం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్రం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు–ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం–2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్య్రం÷–ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## పెద్దమ్మ గుడి కూల్చివేతపై విచారణ

### కూల్చివేత వివరాలు తెలపాలన్న హైకోర్టు

హైదరాబాద్,ఆగస్ట్14(సాక్ష్యం):
బంజారాహిల్స్ రోడ్ నెం.12 పెద్దమ్మ గుడి కూల్చివేతపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని భద్రంగా భద్రపరచాలని సూచించింది. విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కు వాయిదా వేసింది. పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ నమోదైంది. అక్రమంగా కూల్చిన ఆలయాన్ని తక్షణమే నిర్మించాలని పల్లె వినోద్ కుమార్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన న్యాయస్థానం విగ్రహాన్ని భద్రపరిచి.. కూల్చివేతలకు గల ఆధారాలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బంజారాహిల్స్‌లోని పెద్దమ్మగుడి కూల్చివేతపై కొద్ది రోజులుగా వివాదం సాగుతోంది. కూల్చివేతకు నిరసనగా హిందూ సంఘాలు పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. ఈ మేరకు గత మంగళవారం కుంకుమార్చన పూజకు పిలుపునిచ్చారు హిందూ సంఘాల ప్రతినిధులు. ఈ పిలుపుతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్‌కు వెళ్లే అన్ని మార్గాలనూ మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు–చేసుకోకుండా పెద్దమ్మగుడి దగ్గర భారీగా పోలీసులను మోహరించారు. కాగా, తాజాగా ఈ ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది.

## బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

నర్సంపేట ఆగష్టు14( సాక్ష్యం న్యూస్ ) :
నర్సంపేట నియోజకవర్గ బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ అమరవీరుల స్థూపం నుండి పాఖాల్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఎడతెరిపి లేని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జాతీయ త్రివర్ణ పతకా






జెండాలతో యువ మోర్చా నాయకులతో కలసి తిరంగా యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పౌరుడు భారత జాతి సమైక్యతను కాపాడుతూ భావి తరాలలో దేశ భక్తి స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేయ్యాలని, భారత జాతి సమైక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు,నర్సంపేట నియోజకవర్గ మండలాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువ మోర్చా నాయకులు,మహిళా మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ అడిషనల్ డీసీపీ రవికి ఇండియన్ పోలీస్ మెడల్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ,ఆగష్టు 14(సాక్ష్యం న్యూస్ ) :
పోలీస్ కమిషనరేట్ లో పరిపాలన విభాగం అదనపు డీసీపీ గా విధులు నిర్వహిస్తున్న నల్లమల రవికి ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక చేస్తూ కేంద్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా ఏనుగొండ ప్రాంతానికి చెందిన అడిషనల్ డీసీపీ నల్లమల రవి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో యం. ఎస్సీ



పూర్తి చేసి 1991 సంవత్సరంలో ఎస్. ఐ గా ఎంపికై శిక్షణ అనంతరం మెదక్ జిల్లాలోని శివం పేట, తుఫ్రాన్, మునిపల్లె పోలీస్ స్టేషన్లలో ఎస్.ఐ గా చేసి సీఐ గా పదోన్నతి పొంది అమ్రాబాద్, మిర్యాలగూడ, సదాశివపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ సీఐ వ ని చే శా రు అ లా గే డి.ఎస్పీగా సంగారెడ్డి, జహీరాబాద్, అడిషనల్ డీసీపీ కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ గా పని చేశారు. ముఖ్యంగా అదనపు డీసీపీ నక్సల్ ప్రాబల్యం ఉన్న పోలీస్ స్టేషన్లలో సమర్థవంతంగా పని చేయడంతో పాటు, సమస్యాత్మక ప్రాంతాల్లో కూడా విజయవంతం విధులు నిర్వహించి అధికారుల మన్ననలు పొందడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల నుండి పలు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ మెడల్ ఎంపికైన అడిషనల్ డీసీపీ రవికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు డీసీపీ లు, అడిషనల్ డీసీపీ, ఏ. ఎస్పీలు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఘనమైన చరిత్ర కలెక్టర్ బంగ్లా

### 43 మంది కలెక్టర్లు.. 22 గదులు

హన్మకొండ ఆగష్టు14(సాక్ష్యం న్యూస్ ) :
రెండు అంతస్తుల్లో 22 గదులతో అద్భుత నిర్మాణం.. నాటి వైభవానికి ప్రతీకగా నిలిచి సుబేదారి (కలెక్టర్) బంగ్లాగా పేరు పొందింది. హనుమకొండలోని ఈ కట్టడం 13 ఎకరాల్లో సువిశాలమైన గదులతో ఆకట్టుకుంటుంది. చుట్టూ ఎత్తైన చెట్లు, పూలమొక్కలతో ఆ ప్రాంతం



నందనవనాన్ని తలపిస్తోంది. దీన్ని వారసత్వ సంపదగా భావితరాలకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించి రూ.2 కోట్లతో మరమ్మతులు చేపట్టింది. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఆధ్వర్యంలో అక్కడక్కడ దెబ్బతిన్న కట్టడానికి డంగు సున్నంతో పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఇక్కడ లైబ్రరీ, పుడ్కోర్టులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలోనే పర్యాటకులకు అందుబాటులో తీసుకొచ్చేందుకు తీర్చిదిద్దుతున్నారు. అసఫ్ జాహీల కాలంలో 1886లోబ్రిటీష్ అధికారి జార్జిపాల్మర్ భార్య బంగ్లా నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పట్లో వరంగల్ పాలనాధికారులుగా సుబేదారులు నివాసం ఉండడం వల్ల హనుమకొండలోని ఈ ప్రాంతానికి సుబేదారి అనే పేరు వచ్చింది. నాటి నుంచి నేటి వరకు సుమారు 43 మంది కలెక్టర్లు ఈ బంగ్లాను నివాసంగా ఉపయోగించుకున్నారు.


# కాశ్మీర్‌కు ప్రత్యేకహోదా పునరుద్ధరణ

మూడవపేజీ తరువాయి..

దాడి వల్ల ఏర్పడ్డ ప్రాంతీయ భద్రతా సమస్యలను విస్మరించలేమని తేల్చి చెప్పింది. గురువారం జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నాయకత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కీలక వ్యాఖ్యలు చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిని, దాడి కారణంగా జమ్మూకాశ్మీర్‌లో నెలకొన్న ప్రాంతీయ భద్రతా సమస్యల్ని విస్మరించలేము' అని ధర్మాసనం పేర్కొంది. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలంటూ దాఖలు అవుతున్న పిటిషన్లను కలిపి ఓ జాబితా చేయాలని విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ్ కోర్టును కోరారు. ఓ బెంచ్ ఏర్పాటు- చేసి, ఓ కచ్చితమైన సమయాన్ని నిర్ణయిస్తే బాగుంటుందని అన్నారు. దీనికి చీఫ్ జస్టిస్ సమాధానం ఇస్తూ 'ప్రభుత్వం నుంచి ముందు స్పందన రానివ్వండి' అని అన్నారు. కాగా, 2023 డిసెంబర్ నెలలో సుప్రీంకోర్టు జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై విచారణ జరిపింది. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తర్వాత రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2024 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ మధ్యలో జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. 42 సీట్లకు గానూ కూటమి ప్రభుత్వం 27 సీట్లు గెలిచింది. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పా-టై సంవత్సరం అవుతున్నా రాష్ట్ర హోదా పునరుద్ధరించకపోవటంపై సుప్రీం కోర్టులో వరుసగా పిటిషన్‌లు దాఖలు అవుతున్నాయి.

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ



కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

2013లో మొహమీ ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు- హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మి ముకళ్లము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు.

## రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ బెయిల్ రద్దు

మూడవపేజీ తరువాయి..

దర్శన్ బెంగళూరులోని హొసకెరెహళ్లిలోని తన భార్య ఇంటికి వెళ్లి మీడియా నుంచి తప్పించుకొనేందుకు ఎగ్జిట్ గేట్ ద్వారా లోపలికి ప్రవేశించాడని, తన భార్య, కొడుకును కలిసిన అనంతరం పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. చిత్రదుర్గ నివాసి రేణుకాస్వామి హత్య కేసులో నటి పవిత్ర గౌడ, ప్రముఖ నటుడు దర్శన్ ప్రధాన నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేయగా.. దీన్ని రద్దుచేయాలని కోరుతూ కర్ణాటక పోలీసులు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. నిందితులను కస్టడీలోకి తీసుకొని త్వరగా విచారణ చేపట్టాలని సర్వోన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. కర్ణాటకలో దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. పవిత్రకు అసభ్య సందేశం పంపాడన్న కారణంతో అతడిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్రగౌడ సహా 15 మందిని అరెస్టు చేశారు. రేణుకాస్వామిపై అత్యంత పాశవికంగా దాడి చేసినట్టు- విచారణలో తేలింది. అతడికి కరెంట్ షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దర్శన్ తన అభిమాని రేణుకా స్వామి హత్య కేసులో జైలు పాలైన విషయం తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులో చాలా లోపాలు ఉన్నాయని పేర్కొంటూ జస్టిస్ జెబి పార్దివాలా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దానిని రద్దు చేసింది. 2024లో బెంగళూరులో అరెస్టు చేసినప్పుడు ఈ హత్య కేసులో నటుడు నిందితుడిగా ఉన్నాడు. పవిత్ర గౌడతో సహా చాలా మంది ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. బెయిల్ మంజూరు, బెయిల్ రద్దుతో సహా ప్రతి అంశాన్ని మేము పరిగణనలోకి తీసుకున్నాము. హైకోర్టు ఉత్తర్వులో తీవ్రమైన లోపభూయిష్టత ఉందని స్పష్టంగా తెలుస్తుంది; ఇది యాంత్రిక పక్రియను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, హైకోర్టు విచారణకు ముందు దశలో మాత్రమే విచారణ నిర్వహించిందని బెంచ్ పేర్కొంది. దర్శన్‌ను నిర్దోషిగా విడుదల చేయడానికి సరైన కారణం లేదు. హైకోర్టు ఉత్తర్వు ఏకపక్షంగా కనిపిస్తోంది. సాక్షుల వాంగ్మూలాలను హైకోర్టు పరిశీలించింది, ఇది ట్రయల్ కోర్టు పని. ఇంత తీవ్రమైన కేసులో, సమస్యలపై పూర్తి దర్యాప్తు లేకుండా బెయిల్ మంజూరు చేయడం తప్పు, అన్యాయమని వెల్లడించింది. బలమైన ఆరోపణలు, ఫోరెన్సిక్ ఆధారాలు బెయిల్ రద్దుకు మద్దతు ఇస్తున్నాయి. పిటిషనర్ బెయిల్ రద్దు చేయబడిందని ధర్మాసనం పేర్కొంది. దర్శన్, సహ నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు డిసెంబర్ 13, 2024న ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై ఈ తీర్పు వెలువడింది. రేణుకా స్వామి హత్య కేసులో జూన్ 11, 2024న అరెస్టు అయ్యారు. ఆయన దాదాపు 7 నెలలు జైలులో ఉన్నారు. తరువాత, డిసెంబర్ 13, 2024న, కర్ణాటక హైకోర్టు ఆయనకు వైద్య కారణాలతో బెయిల్ మంజూరు చేసింది.

## భారీ వర్షాలతో జంటనగర జలాశయాలకు జలకళ

మూడవపేజీ తరువాయి..

విడుదల చేస్తున్నారు. హిమాయత్ సాగర్ డ్రోన్ దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో భారీ వర్షాలకు మూసీ పరివాహకంలోని పలు కాలువలు పొంగుతున్నాయి. హిమాయత్ సాగర్ నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో మూసీలో ప్రవాహం పెరిగింది. దీంతో పురానాపూల్ శ్మశాన వాటిక నీట మునిగింది. ఫలితంగా అక్కడ జరగాల్సిన అంత్యక్రియలకు విఘాతం కలిగింది. శవాలకు కాల్చేందుకు ఉపయోగించే కట్టెలు నీటిలో తేలియాడుతున్నాయి. వర్షాల కారణంగా అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జికి అనుకొని గత మూడు రోజులుగా వరద ప్రవహిస్తోంది. బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని తగ్గించడం కోసం మూసీలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, బురద మట్టిని హైడ్రా సిబ్బంది తొలగిస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరంతా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లోకి చేరుతుండటంతో నిండుకుండగా మారాయి. దీంతో జలమండలి అధికారులు.. హిమాయత్ సాగర్ గేట్లను ఎత్తి మూసీలోకి వరద నీటిని వదిలారు.

## పాక్ నేతలకు జైశ్వాల్ హెచ్చరిక

న్యూఢిల్లీ,ఆగస్ట్ 14(సాక్ష్యం): పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా, బాధాకరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని విదేశాంగ శాఖ తీవ్ర హెచ్చరికలు చేసింది. పాక్ నేతలు తమ నోటిని అదుపులో ఉంచుకోవాలని, లేకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ (క్షూ।సశషు ÷ఎస) కారణంగా భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చాయి. రెండు దేశాల్లోనూ ఉద్రిక్తతలు ఇప్పుడే చల్లబడుతున్న నేపథ్యంలో పాక్ నేతలు కవ్వింపు చర్యలకు దిగుతున్నారు (శీషశ). అణుదాడికి దిగుతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్, మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో సహా పలువురు నేతలు భారత్‌ను రెచ్చగొట్టే తరహాలో ప్రకటనలు చేస్తున్నారు. ఇటీవలి అమెరికాలో పర్యటనలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ (ఆప ఃషస).. భారత్‌పై అణు బెదిరింపులకు దిగారు.

# ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

మూడవపేజీ తరువాయి..

కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటె-న్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరెలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు.బెంగాల్‌లో డైమండ్ హార్బర్ నియోజకవర్గంపై, యూపీలో అఖిలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై మాకు అనుమానాలున్నాయని రఘునందన్ అన్నారు. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి



తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండింగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

మూడవపేజీ తరువాయి..

ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు



ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడించలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడించింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

## డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్

Deccan Healthcare Limited StayWoW

6-3-347/17/5/A1బ్యాక్ పొజిషన్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ తెలంగాణ-500082
CIN L72200TG1996PLCO24351 • ఇమెయిల్: mailto@deccanhealthcare.co.in • వెబ్‌సైట్: ww.deccanhealthcare.co.in

జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ అన్‌ఆడిటెడ్ ఆర్థిక ఫలితాల ప్రకటన (EPS మినహా రూ.లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | త్రైమాసిక ముగింపు | | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|
| | సంవత్సర ముగింపు | 30.06.2025 | 31.03.2025 | 30.06.2024 | 31.03.2025 |
| | | ఆడిట్ చేయని | ఆడిట్ చేసిన | ఆడిట్ చేయని | ఆడిట్ చేసిన |
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 2214.64 | 2075.18 | 1506.11 | 7506.36 |
| 2 | కాలానికి నికర లాభం / (నష్టం) (పన్నుకు ముందు మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ అంశాలు) | 33.39 | 23.49 | 48.64 | 163.02 |
| 3 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) | 33.39 | 23.49 | 48.64 | 163.02 |
| 4 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన అసాధారణ మరియు / లేదా అసాధారణ అంశాలు) | 23.71 | 12.35 | 36.24 | 115.87 |
| 5 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | 27.51 | 27.63 | 36.23 | 131.09 |
| 6 | చెల్లించిన షేర్ క్యాపిటల్ | 2474.92 | 2342.55 | 2037.62 | 2342.55 |
| 7 | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) గత సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | ----- | ----- | ----- | 8296.52 |
| 8 | ఒక్కో షేరుకు సంపాదన (త్రైమాసికం / సంవత్సరం / ముగిసిన కాలానికి వార్షికం కాదు) | | | | |
| | ఎ: బేసిక్ | 0.10 | 0.05 | 0.18 | 0.54 |
| | బి: డైల్యూటెడ్ | 0.10 | 0.05 | 0.14 | 0.45 |

గమనిక: (1) పైన పేర్కొన్నది SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) నిబంధనలు, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలతో జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన కన్సాలిడేటెడ్ అన్‌ఆడిటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సంగ్రహం. జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ అన్‌ఆడిటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అంటే **www.bseindia.com** మరియు కంపెనీ వెబ్‌సైట్ అంటే **www.deccanhealthcare.co.in**లో అందుబాటులో ఉంది. (2) ఆగస్టు 14, 2024న ముగిసిన ఆడిట్ కమిటీ సమావేశంలో స్వతంత్ర మరియు ఏకీకృత అన్‌ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు సమీక్షించబడ్డాయి మరియు ఆగస్టు 14, 2024న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడింది.

స్వతంత్ర ప్రాతిపదికన ఆర్థిక ఫలితాల యొక్క ముఖ్య సంఖ్యలు (రూ.లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | త్రైమాసిక ముగింపు | | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|
| | | 31.06.2025 | 31.03.2025 | 30.06.2024 | 31.03.2025 |
| | | ఆడిట్ చేయని | ఆడిట్ చేసిన | ఆడిట్ చేయని | ఆడిట్ చేసిన |
| 1 | టర్నోవర్ | 2147.55 | 2082.58 | 1506.11 | 7513.76 |
| 2 | పన్నుకు ముందు లాభం / నష్టం | 30.11 | 24.72 | 49.23 | 166.92 |
| 3 | పన్ను తర్వాత లాభం / నష్టం | 21.25 | 13.60 | 36.89 | 119.79 |

ప్రదేశం : హైదరాబాద్
తేది : 14.08.2025

డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్ కోసం
సం/- మోహక్ గుప్తా - డైరెక్టర్ - DIN: 03534904

## జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్

GENNEX LABORATORIES LIMITED

CIN: L24230TG1990PLC011168

రిజిస్టర్డ్ ఆఫీస్: సర్వే నెం. 133, ఐడిఎ బొల్లారం, జిన్నారం మండలం, మెదక్, సంగారెడ్డి జిల్లా-502 325, తెలంగాణ రాష్ట్రం, ఇండియా

మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరంలో ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్)
[SEBI (LODR) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1)(b) చూడండి]

జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికం ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్)
[SEBI (LODR నిబంధన, 2015) యొక్క నిబంధన 47(1) (b) చూడండి] (రూ. లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | స్టాండ్ అలోన్ | | | | కన్సాలిడేటెడ్ | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ముగిసిన త్రైమాసికం | | | సంవత్సరం ముగింపు | ముగిసిన త్రైమాసికం | | | సంవత్సరం ముగింపు |
| | | 30.06.2025 | 31.03.2025 | 30.06.2024 | 31.03.2025 | 30.06.2025 | 31.03.2025 | 30.06.2024 | 31.03.2025 |
| | | అన్‌ఆడిటెడ్ | ఆడిటెడ్ | అన్‌ఆడిటెడ్ | ఆడిటెడ్ | అన్‌ఆడిటెడ్ | ఆడిటెడ్ | అన్‌ఆడిటెడ్ | ఆడిటెడ్ |
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 2790.44 | 2614.99 | 2379.33 | 10379.92 | 3645.49 | 4415.97 | 3078.68 | 14833.31 |
| 2 | నికర లాభం/(నష్టం) కాలానికి (పన్ను మరియు మినహాయింపదగిన మరియు /లేదా అసాధారణ ఐటంలకు ముందు#) | 484.95 | 232.67 | 491.60 | 1721.15 | 586.64 | 410.46 | 550.84 | 2154.96 |
| 3 | నికర లాభం/(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత#) | 484.95 | 217.67 | 416.60 | 1706.15 | 586.64 | 395.46 | 550.84 | 2139.96 |
| 4 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం/ (నష్టం) (ఎక్స్‌ట్రార్డినరీ తర్వాత మరియు / లేదా ఎక్స్‌ట్రార్డినరీ ఐటమ్స్#) | 414.95 | 150.20 | 491.60 | 1403.68 | 501.64 | 306.99 | 465.84 | 1812.49 |
| 5 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | 414.95 | 150.20 | 416.60 | 1403.68 | 501.64 | 306.99 | 465.84 | 1812.49 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 2314.48 | 2274.48 | 2274.48 | 2274.48 | 2314.48 | 2274.48 | 2274.48 | 2274.48 |
| 7 | రిజర్వులు(రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) గత సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినవిధంగా | | | | | | | | |
| 8 | ఒక్కో షేరుకు సంపాదన (ఒక్కొక్కటి రూ.1/-) (కొనసాగించే మరియు నిలిపి వేయబడిన కార్యకలాపాల కోసం) | | | | 15633.20 | | | | 15822.26 |
| | బేసిక్ | 0.179 | 0.066 | 0.183 | 0.617 | 0.217 | 0.135 | 0.205 | 0.793 |
| | డైల్యూటెడ్ | 0.171 | 0.065 | 0.183 | 0.607 | 0.206 | 0.133 | 0.205 | 0.784 |

గమనిక: ఎ) గమనిక: ఎ) పైన పేర్కొన్న ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు ఆగస్టు 14, 2025న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది. బి) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేసిన త్రైమాసిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారం. త్రైమాసిక మరియు ఆర్థిక సంవత్సర ఫలితాల పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్(లు) మరియు లిస్టెడ్ ఎంటిటీ వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో (www.gennexlab.com) అందుబాటులో ఉంటుంది.

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: ఆగస్టు 14, 2025

జెనెక్స్ లేబొరేటరీస్ లిమిటెడ్ కొరకు
సం/- అరిహంత్ బైద్,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01171845

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)

ఇం.నం. 15-8-1105, 1వ ఫ్లోర్, వరదయ్య నగర్, మమతా హాస్పిటల్ రోడ్, ఖమ్మం-507002, ఫోన్: 08742-298955, సెల్ నం. 7625079213
E-mail:khammam@canfinhomes.com,
Web.www.canfinhomes.com

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 9(1)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ఇందుమూలముగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా **పూస కిరణ్ కుమార్ తండ్రి పూస ఉపేందర్ మరియు పూస సరోజిని భర్త పూస ఉపేందర్** నుండి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన **రూ. 25,29,770/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై మాత్రమే) 14-08-2025** నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను రాబట్టుకొనేందుకు **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", " ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం **24-09-2025**న ఇ-వేలం నిర్వహించబడుతుంది. రిజర్వ్ ధర **రూ.40,40,000/- (రూపాయలు నలభై లక్షల నలభై వేలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ. 4,04,000/- (రూపాయలు నాలుగు లక్షల నాలుగు వేలు మాత్రమే).**

**స్థిరాస్తి సంక్షిప్త వివరణ**

ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్, ఖమ్మం మున్సిపల్ లిమిట్స్‌లో, బుర్హాన్‌పురం వద్ద 83-40 చ.మీటర్లకు సమానమైన 99-75 చ.గజాల విస్తీర్ణంలోని ఇంటి నం. 11-9-55/ఏ ఇంటి యొక్క యావత్తు. **సరిహద్దుగా: తూర్పు:** ఎన్ సోమలక్ష్మి ప్లాట్, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** పి. అనిత ప్లాట్

**తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్ : ఏమీ లేవు**

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ **https://www.canfinhomes.com/SearchAuction.aspx**లో అందించబడ్డాయి. ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: **www.bankeauctionwizard.com**

తేదీ: 15-08-2025
ప్రదేశం: ఖమ్మం

సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా

बैंक ऑफ़ इंडिया Bank of India BOI Relationship beyond ban

హైదరాబాద్ అస్సెట్ రికవరీ బ్రాంచ్
10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 3వ అంతస్తు,
ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004
ఫోన్: 040-23317312/13
ఇమెయిల్:Asset Recovery Branch.Telangana@bankofindia.co.in

Ref. No. HARB:SARFAESI:25-26:48 Date: 06.08.2025

**ఎటువంటి పక్షపాతం లేకుండా**
**రిజిస్టర్డ్ పోస్ట్ విత్ ఎ.డి.**

**టు, టు, తనఖాదారు పేరు మరియు చిరునామా: 1. శ్రీ బెలిదే రాజేందర్, తండ్రి లేట్ బి. కామేశ్వర్ రావు,** 9-9-84, గిర్మాజీపేట్, వరంగల్ 506002

సర్/మేడమ్,

**విషయం: SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13(8) కింద నోటీసు (30 రోజుల రిడెంప్షన్ నోటీసు)**

SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) ప్రకారం దిగువ సంతకందారు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిగా ఈ నోటీసు జారీ చేయడం జరిగింది.

1. అయితే, మీరు **M/s శక్తిశ్రీ బయో క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్** కు బ్యాంకు మంజూరు చేసిన వివిధ క్రెడిట్ పరిమితికి సంబంధించి **రూ.10,44,59,866.79** ప్లస్ ఒప్పంద రేటు ప్రకారం NPA తేదీ నుండి వడ్డీ నెలవారీగా ఖర్చులు, వ్యయాలు మొదలైన బకాయిలు చెల్లించడంలో డిఫాల్ట్ అయ్యారు. అందువల్ల, అధీకృత అధికారి SARFAESI చట్టం 2002 యొక్క U/s 13(2) ప్రకారం పైన పేర్కొన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు చెల్లించాలని రుణగ్రహీతలు మరియు హామీదారులను కోరుతూ 07.10.2017 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. చెప్పబడిన డిమాండ్ నోటీసు ఉన్నప్పటికీ, మీరు చెల్లింపు చేయడంలో విఫలమయ్యారు. పర్యవసానంగా, అధీకృత అధికారి, చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, SARFAESI చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 నిబంధనలకు అనుగుణంగా, 05.05.2018న ఇక్కడ క్రింద ఉన్న షెడ్యూల్‌లో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ, మీరు డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లింపు చేయడంలో విఫలమయ్యారు.
2. ఇప్పుడు, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలకు అనుగుణంగా, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు మొత్తం డిమాండ్/బకాయిలు మరియు ఛార్జ్ చేయని వడ్డీని ఖర్చులు, వ్యయాలు మొదలైన వాటితో సహా చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మీకు 30 రోజుల నోటీసు ఇవ్వబడింది, లేని పక్షంలో, షెడ్యూల్ తనఖా ఆస్తి అమ్మకం/వేలం కోసం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నియమం 8(6) మరియు నియమం 9(1) ప్రకారం బ్యాంక్ సేల్ నోటీసును జారీ చేసి ప్రచురించడానికి ముందుకు సాగుతుంది. నిబంధనల ప్రకారం అమ్మకపు నోటీసు రెండు వార్తాపత్రికలలో (ఒకటి ఆంగ్లంలో మరియు మరొకటి స్థానిక భాషలో) ప్రచురించబడుతుంది.
3. అమ్మకపు నోటీసు ప్రచురించబడిన తర్వాత, SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) కింద అందించబడిన విధంగా, దిగువ షెడ్యూల్ చేయబడిన తనఖా ఆస్తికి సంబంధించి మీ విమోచన హక్కు జప్తు చేయబడుతుందని దయచేసి గమనించండి.
4. ఈ నోటీసు సెక్యూర్డ్ క్రెడిటర్‌గా బ్యాంక్ హక్కులు మరియు పరిష్కారాలకు పక్షపాతం లేకుండా జారీ చేయబడింది మరియు ఇది ఏ రకమైన అడ్మిషన్ లేదా మినహాయింపుకు సమానం కాదు.

**ఆస్తి యొక్క పూర్తి వివరణ**

శ్రీ బెలిదే రాజేందర్ పేరు మీద వరంగల్ నగరం మరియు జిల్లాలోని గిర్మాజీపేటలో ఉన్న మున్సిపల్ నంబర్ 9-9-84 కలిగిన మొత్తం వైశాల్యం 460.00 చదరపు గజాలు, 384.56 చదరపు మీటర్లకు సమానమైన, RCC రూఫ్ రెసిడెన్షియల్ ఇల్లు యొక్క యావత్తు. **సరిహద్దు: ఉత్తరం:** మొదటి పార్టీకి కేటాయించిన ఇల్లు (ఇం.నం.9-9-85), **తూర్పు:** పి. రామలింగం ఇల్లు, **పశ్చిమం:** 30'.0 వైడ్ రోడ్, **దక్షిణం:** శివ మల్లయ్య ఇల్లు,
డాక్యుమెంట్ వివరాలు: **MOD:** 3911/2014 తేదీ 15.07.2014 **SRO**: జనగాం; **MOD**: 6585/2014 తేదీ 18.11.2014 **SRO**: జనగాం; **MOD**: 3597/2015 తేదీ 28.05.2015 **SRO**: జనగాం; **రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ డాక్ నం.** 9738/2006 తేదీ 31.10.2006 **SRO**: వరంగల్; **స్వాధీనం:** సింబాలిక్.

సం/- అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ ఇండియా

## బ్యాంక్ ఆఫ్ ఇండియా

Bank of India Relationship beyond banking

హైదరాబాద్ అస్సెట్ రికవరీ బ్రాంచ్
10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 3వ అంతస్తు,
ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004
ఫోన్: 040-23317312/13
ఇమెయిల్:Asset Recovery Branch.Telangana@bankofindia.co.in

Ref. No. HARB:SARFAESI:25-26:46 Date: 05.08.2025

**ఎటువంటి పక్షపాతం లేకుండా**
**రిజిస్టర్డ్ పోస్ట్ విత్ ఎ.డి.**

**టు, 1) శ్రీ దిండిగాల పురుషోత్తం** తండ్రి డి నర్సయ్య డి.నం: 5-30/3, ప్లాట్ నం: 20, సర్వే నం: 430, గంధంవారిగూడెం గ్రామం, నల్గొండ టౌన్, నల్గొండ జిల్లా తెలంగాణ 508 004.
**2) శ్రీ దిండిగాల పురుషోత్తం** తండ్రి డి నర్సయ్య ఇం.నం. 1-7-659/ఎ/7/1/బి, రాంనగర్, ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ 500 020.
**3) శ్రీమతి సరిత గౌరిశెట్టి** భర్త జి మహేష్ ప్లాట్ నం: 104, ఎంఐజి-281, మహావీర్ టవర్స్, రోడ్ నం: 4, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ 500 072.
సర్/మేడమ్,

**విషయం: SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13(8) కింద నోటీసు (30 రోజుల రిడెంప్షన్ నోటీసు)**

SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) ప్రకారం దిగువ సంతకందారు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిగా ఈ నోటీసు జారీ చేయడం జరిగింది.

1. అయితే, మీరు బ్యాంకు మంజూరు చేసిన వివిధ క్రెడిట్ పరిమితికి సంబంధించి నెలవారీ ఖర్చులు, వ్యయాలు మొదలైన వాటితో కలిపి ఒప్పందం రేటు ప్రకారం **28.10.2023 నుండి రూ.1,02,18,837** Ps ప్లస్ వడ్డీ బకాయిలను చెల్లించడంలో డిఫాల్ట్ అయ్యారు. అందువల్ల, అధీకృత అధికారి 30.10.2023 తేదీన SARFAESI చట్టం 2002 యొక్క U/s13(2) ప్రకారం పైన పేర్కొన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు చెల్లించాలని రుణగ్రహీతలు మరియు హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు. చెప్పబడిన డిమాండ్ నోటీసు ఉన్నప్పటికీ, మీరు చెల్లింపు చేయడంలో విఫలమయ్యారు. పర్యవసానంగా, అధీకృత అధికారి, చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, SARFAESI చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క నిబంధనలకు అనుగుణంగా, ముఖ్యంగా క్రింద షెడ్యూల్‌లో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను 05.01.2024న స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తిని సింబాలిక్ స్వాధీనం చేసుకున్నప్పటికీ, మీరు డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లింపు చేయడంలో విఫలమయ్యారు.
2. ఇప్పుడు, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలకు అనుగుణంగా, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు మొత్తం డిమాండ్/బకాయిలు మరియు ఛార్జ్ చేయని వడ్డీని ఖర్చులు, వ్యయాలు మొదలైన వాటితో సహా చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మీకు 30 రోజుల నోటీసు ఇవ్వబడింది, లేని పక్షంలో, షెడ్యూల్ తనఖా ఆస్తి అమ్మకం/వేలం కోసం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నియమం 8(6) మరియు నియమం 9(1) ప్రకారం బ్యాంక్ సేల్ నోటీసును జారీ చేసి ప్రచురించడానికి ముందుకు సాగుతుంది. నిబంధనల ప్రకారం అమ్మకపు నోటీసు రెండు వార్తాపత్రికలలో (ఒకటి ఆంగ్లంలో మరియు మరొకటి స్థానిక భాషలో) ప్రచురించబడుతుంది.
3. అమ్మకపు నోటీసు ప్రచురించబడిన తర్వాత, SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) కింద అందించబడిన విధంగా, దిగువ షెడ్యూల్ చేయబడిన తనఖా ఆస్తికి సంబంధించి మీ విమోచన హక్కు జప్తు చేయబడుతుందని దయచేసి గమనించండి.
4. ఈ నోటీసు సెక్యూర్డ్ క్రెడిటర్‌గా బ్యాంక్ హక్కులు మరియు పరిష్కారాలకు పక్షపాతం లేకుండా జారీ చేయబడింది మరియు ఇది ఏ రకమైన అడ్మిషన్ లేదా మినహాయింపుకు సమానం కాదు.

**ఆస్తి యొక్క పూర్తి వివరణ**

శ్రీ దిండిగాల పురుషోత్తం పేరు మీద నమోదు చేయబడి నల్గొండ జిల్లా, నల్గొండ ఉప జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, నల్గొండ నగర మునిసిపాలిటీ పరిధిలో నల్గొండ పట్టణం, గంధంవారిగూడెం గ్రామంలోని సర్వే నెం:430 లోని ప్లాట్ నెం:20 లో 322.22 చదరపు గజాలు (లేదా 277.76 చదరపు మీటర్లు) 1656.00 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC పైకప్పుతో ఉన్న డి నెం:5-30/3 ఉన్న నివాస ఆస్తి యావత్తు, మరియు సరిహద్దులుగా ఉంది: ఉత్తరం: 25' వెడల్పు గల రహదారి, తూర్పు: ఎన్ మణెమ్మ ప్లాట్, పశ్చిమం: 20' వెడల్పు గల రహదారి, దక్షిణం: ఇతరుల ప్లాట్ డాక్యుమెంట్ వివరాలు: డాక్యుమెంట్ నెం:14500/2020 ఎస్ఆర్ఓ పేరు: నల్గొండ.

సం/- అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ ఇండియా

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సన్నద్ధం..

విజయవాడ,ఆగస్ట్14(సాక్ష్యం): విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి సర్వం సిద్ధంగా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో కె. చైతన్యలు వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ప్రాంగణాన్ని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. త్రివర్ణ శోభిత వేడుకలకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. రాజకుమారి, డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ కె.వి.జి. లలిత, ప్రోటోకాల్ డైరెక్టర్ టి. మోహన్‌రావులు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారన్నారు. ఏఎస్‌పి కాకినాడ పి దేవరాజ్ మనీష్ పరేడ్ కమాండర్‌గా, ఏపీఎస్‌పీ 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పీవీ హనుమంతు పరేడ్ సెకండ్-ఇన్-కమాండ్‌గా, పరేడ్ అడ్జుటెంట్‌గాఏపీఎస్‌పీ శ్రీకాకుళం 1వ బెటాలియన్ జి.రాఘు లు వ్యవహరించనున్నారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కవాతులో ఏపీఎస్‌పీ రెండో బెటాలియన్ (కర్నూలు), ఏపీఎస్‌పీ 5వ బెటాలియన్ (విజయనగరం), తెలంగాణ స్టేట్ పోలీస్, ఏపీఎస్‌పీ 16వ బెటాలియన్ (విశాఖపట్నం), ఏపీఎస్‌పీ 3వ బెటాలియన్ (కాకినాడ), ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌సిసి బాలురు, ఎన్‌సీసీ బాలికలు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ, ఏపీ సైనికల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ బృందాలు పాల్గొననున్నాయి. బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, భకరాపేట, అనంతపురం, విశాఖపట్నం, ఏపీఎస్‌పీ బెటాలియన్‌తో పాటు ఎస్ఏఆర్ సీపీఎల్ హైదరాబాద్ యూనిట్ బ్రాస్, బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో పాల్గొంటాయని, మంగళగిరి ఏపీఎస్‌పీ బెటాలియన్స్ పైప్‌బ్యాండ్, ప్రదర్శించనున్నాయని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్, గుప్తా, ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్, ప్రిన్సిపల్ సెక్రటరీ జి.ఏ.డి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ డిజిపి ఎన్ మధు సూదన్‌రెడ్డి, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, అలంకృత శకటాలు పెరేడ్ లో పాల్గొంటాయన్నారు. గౌరవ రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకానున్నారన్నారు. ప్లానింగ్, సిఆర్‌డిఏ, పరిశ్రమలు, పౌరసరఫరాలు, ఆర్‌టిజిఎస్, పంచాయతీరాజ్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్, అటవీ, రవాణా, ఏపి మ్యారెన్‌టైన్ బోర్డు, వైద్య కుటుంబ సంక్షేమ, విద్య, వ్యవసాయ, సెర్ఫ్, మహిళా శిశు సంక్షేమం, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్, పట్టు పరిశ్రమ, టూరిజం, మెప్మా, ఎనర్జీ తదితర శాఖలకు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొంటాయని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## దొంగ ఓట్లతో గెలవడం గెలుపేనా

పులివెందుల,ఆగస్ట్14(సాక్ష్యం): పులివెందుల జడ్పీటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి లతారెడ్డి దొంగ ఓట్లు వేసుకుని గెలిస్తే అది గెలుపేనా? అని వైఎస్సార్ సిపి ఎంపి అవినాష్ రెడ్డి ప్రశ్నించారు. అసలు ఈ ఎన్నికలో నిజమైన ఓటర్లు పోలింగ్ బూత్ లకే రాలేదని, టిడిపి నేతలు, కార్యకర్తలు దొంగ ఓట్లు- వేసుకున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ.. 'అసలు దీన్ని ఎలక్షన్ అంటారా?.. ఇంకేమైనా అంటారా?. మీరు గెలిచామని మీరు (టిడిపినేతలు) అనుకోవాల్సిందే తప్ప ప్రజలు అనుకునే అవకాశమే లేదు. ఎందుకంటే అసలు ప్రజలు ఓట్లు- వేస్తే కదా.. మీరు గెలిచాం అని చెప్పుకోడానికి?. మీ దొంగ ఓటర్లు కూడా మీరు గెలిచారు అని అనుకోరు. ఎందుకంటే జరిగిందతా వారికి తెలుసు కాబట్టి. వారితో ఓట్లు- వేయించలేదు

# 30 ఏళ్లుగా ఓటేసే పరిస్థితి లేదు

**ఇవాళ ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారు**

**విలువల రాజకీయం చేస్తే మంచిది**

**జగన్‌కు హోంమంత్రి అనిత సూచన**

అమరావతి,ఆగస్ట్14(సాక్ష్యం): గత 30 ఏళ్లలో కడపలో ఎక్కడైనా స్వచ్ఛందంగా ఓటు- వేసే పరిస్థితి లేదని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కనీసం నామినేషన్ కూడా వేసే పరిస్థితి లేకండా జగన్ మోహన్ రెడ్డి రూల్ చేశాడు.. కానీ ప్రస్తుతం ప్రతీ ఒక్కరు స్వచ్ఛందంగా బయటకు వచ్చి ఓటు- వేశారు.. ప్రజాస్వామ్యం రుచి చూసారు.. ఒక్క రాష్ట్రమే కాదు.. పులివెందుల, ఒంటిమిట్ట కూడా కూటమి వైపు ఉన్నాయని ఈ విజయం ద్వారా తెలుస్తుంది.. ఆరు వేల ఓట్లతో పులివెందుల జెడ్పీటీసీ మెజారిటీతో కైవసం చేసుకున్నాం.. కూటమి ప్రభుత్వాన్ని పులివెందుల ప్రజలు స్వాగతం పలికారు.. వైసీపీకి కనీసం డిపాజిట్ రాలేదు అని ఎద్దేవా



చేసింది. ప్రజాస్వామ్యాన్ని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని నమ్ముకున్న వారి ఎవరు నష్టపోలేదు.. రాజా రెడ్డి రాజ్యాంగాన్ని నమ్ముకుని జగన్ మోహన్ రెడ్డి 151 సీట్లు- నుంచి 11 సీట్లు-కి పడిపోయారని ఆరోపించింది. పోలింగ్ బూత్ లు మార్చమని గోల చేశారు.. మార్చడం అనేది ఎన్నికల సంఘం చేతిలో ఉంటు-ంది.. గత వైసీపీ ప్రభుత్వంలో పోలీసులను వారి సొంత పనులకు వాడుకున్నారు.. పోలీసులను గౌరవంగా పని చేసుకునే పరిస్థితి లేదని వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఇక, తాడేపల్లి నుంచి ఒక స్క్రిప్ట్ వస్తుంది.. ఆ స్క్రిప్ట్ ను వైసీపీ వాళ్ళు అమలు చేస్తున్నారని మంత్రి అనిత తెలిపింది. సొంత పార్టీకి చెందిన పేర్ని నాని తప్పుగా మాట్లాడితే ఖండించలేదు.. ముఖ్యమంత్రి చంద్రబాబు వయసుకు కూడా గౌరవం ఇవ్వడం లేదు.. మాకు ఒక సంస్కారం ఉంది.. వైసీపీలా నోటికి వచ్చినట్టు- మాట్లాడడం సరికాదు.. జగన్ 30 ఏళ్ళ సీఎం అని చెప్పుకుని 11 సీట్లకు పడిపోయారు.. కానీ, చంద్రబాబు రోజుకు 18 గంటల పాటు- పని చేస్తున్నారని పేర్కొనింది. చంద్రబాబును టచ్ చేయకూడదు.. ఆ రోజు టచ్ చేశావ్ జగన్.. ఈ రోజు నీకు ప్రతిపక్షం కూడా లేదని తెలిపింది. సంస్కారం లేని వాళ్ళ గురించి మేము మాట్లాడాం.. పులివెందులకు, కడపకు నీళ్ళు ఇచ్చిన ఘటన ఒక్క చంద్రబాబుదే.. నెలకు నాలుగు రోజుల మాత్రమే జగన్ ఏపీకి వస్తాడని మంత్రి వంగలపూడి అనిత చెప్పుకొచ్చారు. అయితే, రాజకీయం ఎలా చేయాలో కూడా తెలియని వ్యక్తి జగన్ అని వంగలపూడి అనిత పేర్కొనింది. విలువులతో కూడిన రాజకీయాలు చేయ్.. మేము కూడా స్వాగతిస్తామన్నారు. పోలీస్ ఉద్యోగాలు తీయడానికి ఆయన ఎవరు.. నిత్యం ఖాకీ చొక్కా వేసుకుని వాళ్ళ ఉద్యోగం వాళ్ళు చేస్తున్నారు.. గత ఐదేళ్లు పోలీస్ శాఖతో ఊడిగం చేయించుకున్నాడు.. ప్రతి పనికి పోలీసులను వాడుకున్నాడు.. చంద్రబాబు పాలనలో పని చేసిన ఏ ఒక్క ఉద్యోగి కూడా జైలుకు వెళ్లలేదు.. కానీ, జగన్ ప్రభుత్వంలో పని చేసిన ఉద్యోగులు జైలుకు వెళ్లారని సె-టైర్లు వేసింది. ఇదే చంద్రబాబు పాలనకు నిదర్శనం.. బాధ్యతగా పని చేయాల్సిన అవసరం మా మీద ఉంది.. లా అండ్ ఆర్డర్ విషయంలో దేశంలో ఏపీ రెండో స్థానంలో నిలిచింది.. సూపర్ సిక్స్ లో ఉన్న ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నాం.. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని వంగలపూడి అనిత వెల్లడించింది.

# పులివెందులలో ప్రజాస్వామ్యం ఖూనీ

**ఏకపక్షంగా అధికార దుర్వినియోగం**

**దీనిని బ్లాక్ డేగా మేము భావిస్తున్నాం**

**మాజీమంత్రి బొత్స సత్యనారాయణ**

విజయనగరం,ఆగస్ట్14(సాక్ష్యం): పులివెందుల జెడ్పీటీ-సీ ఉప ఎన్నికలపై మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పులివెందుల ఎన్నికలను ప్రభుత్వం అపహాస్యం చేసింది.. ఎన్నికలు అంటే ప్రభుత్వానికి ఎందుకు భద్రతాభావం కలుగుతుందో చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు.
14 నెలల్లో రాష్ట్రాన్ని ఉద్ధరించానని చెప్పుకునే చంద్రబాబుకే తన పాలనపై నమ్మకం లేదనే విషయం అర్థమవుతోందని పేర్కొన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకుంటారు.. కానీ, మంత్రిని మాత్రం విచ్చలవిడిగా తిరగనిస్తారా? అని మండిపడ్డారు. ఇక, పోలీసులు, టీడీపీ కార్యకర్తలు ఓట్ల అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. దౌర్జన్యంతో గెలవాలని చూస్తే ప్రజలు చూస్తు ఊరుకోరు.. ఎన్నికల రోజును 'బ్లాక్ డే'గా మేము భావిస్తున్నామని బొత్స చెప్పుకొచ్చారు. ఇక, పులివెందులలో ప్రజాస్వామ్యం వచ్చిందని కూటమి నేతలు చెబుతున్నారు.. ఏమి వచ్చింది.. ఒక ఏమిటి? అని ప్రశ్నించారు. దొంగ ఓట్లు- వేసిన వారిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని ఎమ్మెల్సీ బొత్స ప్రశ్నించారు. అయితే, 2029 ఎన్నికల



జెడ్పీటీ-సీ ఉంటే ఎంత, పోతే ఎం? అని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. కానీ, ఎన్నికల పక్రియ జరిగిన తీరు మాత్రం అభ్యంతరకరమైనది.. చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యల్లో తప్పేముంది? అందులో టీ-డీపీ వాళ్లు చొక్కాలు చింపుకోవడానికి.. చంద్రబాబు అప్రజాస్వామిక విధానాలు చరిత్రలో నిలిచిపోతాయని చెప్పుకొచ్చారు. త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో.. మేము పోటీ- పడతామన్నారు. కాగా, ఉఒఏ స్థాయి అధికారి వచ్చి తలుపులు కొట్టడం కోసం మంత్రి పార్థసారథినీ కాచుకుని కూర్చోమని చెబుతున్నాను అని బొత్స సత్యనారాయణ అన్నారు. ఈవీఎంలు అయితే టాంపరింగ్, బ్యాలెట్ పేపర్ అయితే రిగ్గింగ్ చేస్తామని కూటమి నేతలు పరోక్షంగా సూచిస్తున్నారు.. ఇక, ఆంధ్రప్రదేశ్‌లో 12 శాతం ఓటింగ్ తేడా వచ్చింది.. దానిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రస్తావించలేదో వైఎస్ జగన్ ప్రశ్నించారు.. తెలంగాణలో ఉన్నది చంద్రబాబు శిష్యుడు కనుక హాట్‌లైన్‌లో ఉన్నారేమో అన్న భావన జగన్‌ది అని ఆయన అన్నారు.

## 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం

**కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు**
**జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం**

అమరావతి,ఆగస్ట్14(సాక్ష్యం): రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీ-డీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు- వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.

# జగన్ ఇలాఖాలో టిడిపి పాగా

**పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసీల్లో ఘన విజయం**

**30 ఏళ్ల తరవాత తొలిసారి పులివెందులలో గెలుపు**

**కడపలో ప్రజాస్వామ్యం గెలిచింది**

**40 ఏళ్లుగా ఇక్కడ వైఎస్ కుటుంబం భయపెట్టింది**

**రెండు జడ్పీటిసిలు గెల్చుకోవడంతో ప్రజల్లో చైతన్యం**

**మీడియాసమావేశంలో మంత్రి సవిత**

కడప,ఆగస్ట్14(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఉత్కంఠ రేపిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. నువ్వా...నేనా అంటూ.. రసవత్తరంగా సాగిన ఎన్నికల సమరంలో టిడిపి పైచేయి సాధించింది. మాటల యుద్ధాలు.. సవాళ్లకు ప్రతి సవాళు.. ఘర్షణల మధ్య సాగిన ఎన్నికలకు ప్రజలు తీర్పు వెలువరించారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై టీడీపీకి ప్రజలు నీరాజనం పట్టారు. 30 సంవత్సరాల తర్వాత పులివెందుల గడ్డపై టీడీపీ తన సత్తా చాటుతూ విజయభేరి మోగించింది. అలాగే ఒంటిమిట్టలోనూ.. టీడీపీ భారీ విజయం సొంత చేసుకుంది. అయితే ప్రస్తుతం



జరిగింది జడ్పీటీసీ ఉపఎన్నిక మాత్రమే. ఏడాది మాత్రమే పదవీ కాలం ఉంటుంది. అయినా రాజకీయ పార్టీలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేశాయి. అందుకే ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పోటాపోటీగా సాగిన పులివెందుల ఉపఎన్నిక స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. జడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో 30 ఏళ్ల తర్వాత పులివెందుల గడ్డపై ఆమె విజయభేరి మోగించారు. వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. వైకాపాకు 683 ఓట్లు లభించాయి. స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు- లభించాయి. ఈ ఉప ఎన్నికలో 74 శాతం ఓటింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. ఈ స్థానానికి తెదేపా, వైకాపా, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులతో కలిపి 11 మంది బరిలోకి దిగారు. ఈ ఎన్నికలో లతారెడ్డి గెలుపొందినందుకు రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి సవిత అభినందించారు. ఈ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలోనూ తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రెండు రౌండ్లలో కలిపి వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6,351 ఓట్లు- రాగా.. టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి 12,505 ఓట్లు- వచ్చాయి. టీడీపీ మెజారిటీ 6,154కు చేరింది. ఒంటిమిట్టలో టీడీపీ గెలవడంతో ఆ పార్టీ నేతలు టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని, టిడిపి అభ్యర్థులు భారీ మెజార్టీ సాధించారని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పేర్కొన్నారు. అభ్యర్థులు గెలిచిన తరవాత ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందులలో 40 ఏళ్లుగా స్థానిక ఎన్నికల్లో వైయస్ కుటుంబం దోచుకోవడం దాచుకోవడం ద్వారా భయపెట్టి గెలిచేదని తెలిపారు. పులివెందులలో బీటెక్ రవి ధైర్యంగా తన భార్యని ఎన్నికల్లో నిలబెట్టారని చెప్పారు. అదే నమ్మకంతో కూటమి సహకారంతో ఆమె భారీ మెజార్టీతో గెలిచిందని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి ధైర్యంగా ఓట్లు- వేయమని ప్రజలకు చెప్పడంతో వారు ధైర్యంగా వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటును మొదటిసారి వేశారని తెలిపారు. అవినాష్ రెడ్డి ఇంటింటికి వచ్చి ఓటు వేయమని సేవ్ డెమోక్రసీ అడుగుతుంటే ప్రజలు నవ్వుకున్నారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి గెలవమని తెలుసుకుని 4 రోజులు నుంచి డ్రామాలాడుతూ ఎన్నికలు రద్దు చేయాలంటున్నారని విమర్శించారు. రెండు స్థానాలు రీపోలింగ్ అన్నారు, మళ్లీ రీపోలింగ్ జరిపారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలను రద్దు చేయాలని అంటున్నారని తెలిపారు. ప్రజలే వైసిపి ప్రభుత్వాన్ని బైకాట్ చేస్తున్నారనే విషయం జగన్ మోహన్ రెడ్డి తెలుసుకోవాలని చెప్పారు. పులివెందులలో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ఏ రోజు కూడా పులివెందులను పట్టించుకున్న పాపానపోలేదని పేర్కొన్నారు. గతంలో బీటెక్ రవి గెలిచారని, ఇప్పుడు తన భార్యను గెలిపించుకున్నారని తెలిపారు. రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జడ్పిటిసి ఎన్నికల విజయం మా యువ నాయకుడు లోకేష్ కు బహుమతిగా ఇస్తున్నామని చెప్పారు. భయపెట్టి గెలిచిన ఎన్నికల స్థాయి నుంచి ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచి చూపించామని పేర్కొన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో క్రూయల్ డెమోక్రసీ నుంచి రియల్ డెమోక్రసీ వచ్చిందని తెలిపారు. వైసిపి అరాచక పాలన, నిధుల దోపిడీతో మా కూటమి పోరాట ఫలితం చంద్రబాబు, మోడీ అభివృద్ధి వల్లే పులివెందుల విజయం అన్నారు. అవినాష్ రెడ్డి, భారతి దగ్గరుండే వివేకానంద రెడ్డిని హత్య చేయించి, పోలీసులను నోరు మూయించిన విషయం బయటకు వచ్చాయని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓడిపోయిన వైయస్ కుటుంబానికి సిగ్గుండాలని పేర్కొన్నారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది ఏదో పొడుస్తానని విర్రవీగుతు న్నారని, కలలో కూడా జరగదని హితువు పలికారు. మాజీ ఎమ్మెల్సీ బీ-టె-క్ రవి మాట్లాడుతూ ఇది ప్రజా విజయం, జిల్లాలో అందరూ సహకరించారని తెలిపారు.

విజయానికి ప్రధానంగా నాలుగు కారణాలు ఉన్నాయని చెప్పారు. చంద్రబాబు సుపరిపాలన, పులివెందులలో ఈరోజు కూడా ప్రజలు స్వేచ్ఛగా ఓటు- వేసిన పరిస్థితి లేదని పేర్కొన్నారు. ప్రజలు స్వేచ్ఛగా వచ్చి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. వారికి డిపాజిట్ కూడా రాలేదని చెప్పారు. వైయస్ కుటుంబం దారుణంగా పులివెందులను పట్టిపీడిస్తోందని, వచ్చే ఎన్నికల్లో కూడా స్వేచ్ఛగా వచ్చి ఓట్లు- వేసి వైసిపిని తీవ్రమైన పదజాలంతో దూషించి ఓడిస్తామని పేర్కొన్నారు. అది వింటే జగన్ మోహన్ రెడ్డి ఆత్మహత్య చేసుకుంటా రని తెలిపారు. టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైసిపి రాష్ట్రంలో కనుమరుగడం ఖాయమని చెప్పారు. పులివెందుల జడ్పిటిసి గా ఎన్నికైన లతా రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో విజయం సాధించాలని పేర్కొన్నారు. అనంతరం లతారెడ్డిని అభినందించారు. సమావేశంలో ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, హరిప్రసాద్, రిత్విక్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల నిరసన ర్యాలీ



మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 14( సాక్ష్యం) నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు నిరసన ర్యాలీ నిర్వహించారు తమకు గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ స్కీం ద్వారా దరఖాస్తులు తీసుకోగా వచ్చిన దరఖాస్తులల్లో ఎంపికైన దరఖాస్తుదారులను డ్రా ద్వారా కేటాయించిన ఇళ్లను వెంటనే ఉపయోగించాలని డిమాండ్ చేశారు ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ వాటిని తమకు అందించడంలో జప్యం జరుగుతుందని లబ్ధిదారులు ఆరోపించారు ప్రభుత్వం ఈ విషయంపై తక్షణమే స్పందించి ఇళ్లకు సంబంధించిన తాళాలు తమకు అందజేయాలని కోరుతూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

## సర్వీస్ రోడ్డ పార్కింగ్ స్థలమా





మిర్యాలగూడ ఆగస్ట్ 14(సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లా,మిర్యాలగూడ పరిధిలో సాగర్ రోడ్డులోని ఫ్లైఓవర్ కి ఇరువైపులా సర్వీస్ రోడ్డు గుంతల మయంగా మారి, వర్షాలు పడినప్పుడు పిల్ల కాలువలను తలపిస్తున్నాయి. దీనికి తోడు ఫ్లై ఓవర్ ప్రక్కగా పట్టణంలోని ప్రైవేట్ క్రేన్లు, జెసిబిలు, డీసీఎంలు, డోజర్లు ఆపి ఉన్న కారణంగా, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొందరికి ఇది సర్వీస్ రోడ్డ లేక వాహనాలు నిలుపు స్థలమా అని అనుమానం వెక్తం చేస్తునారు సంబంధిత అధికారులు ఎన్ని ప్రమాదాలు జరిగినా పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకుని, ఆ రోడ్డును గుంతలు లేకుండా చేసి, ఫ్లై ఓవర్ పక్కగా ప్రైవేటు తదితర వాహనాలు నిలపకుండా చేసి, తగి చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## వరదనిటితో నిండిన సబ్ జైలు రోడ్



మిర్యాలగూడ ఆగస్ట్ 14(సాక్ష్యం) నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మహాలక్ష్మి అమ్మవారి గుడిదగ్గర ఊపొంగిన వరద నీరు వర్షం పడిన ప్రతిసారి ఇదేపరిస్థితి నిరంతరం రద్దీగా ఉండే సబ్ జైలు రోడ్ లో డ్రైనేజీ నీరు రోడ్ పైకి వచ్చి అటుగా వెళ్లే వాహన దారులకు తీవ్ర ఇబంది ఎదురావుతుంది రావాలన్నా పోవాలన్నా తీవ్రయిబంది ఎదురవుతుంది అంటున్నారు ఇప్పటికైనా అధికారులు ఈ విషయం పై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకొవాలని స్థానిక ప్రజలు కొరుంటున్నారు ప్రభుత్వ తరుపున డ్రైనేజి కి మరియు సీసీ రోడ్ ల ఏర్పాటుకు నిధులు ఉన్న పటించుకొని అధికారుల నిర్లక్ష్యాన్ని పట్ల కొందరు ప్రజలు అసంతృప్తి వెక్తం చేస్తునారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలు

స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్





మిర్యాలగూడ డివిజన్ ఆగస్ట్ 14(సాక్ష్యం) నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలను నిర్వహించనున్నట్లు స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. 6 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని ప్రకటించారు. భారత స్వాతంత్ర్య సముపార్జన సాధనలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పాత్ర ( ద రోల్ ఆఫ్ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ఆన్ అటెయినింగ్ ఫ్రీడమ్ ఫర్ ఇండియా) అంశంపై ఆరు ఏ-4 సైజ్ పేపర్ లకు మించకుండా ఇంటి వద్ద నుంచి లేదా ఉపాధ్యాయుల సమక్షంలో వ్యాసం రాసి తమకు పంపాలని కోరారు. ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని పాఠశాలల్లో చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. వ్యాసాలు రాసిన అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్/ సంబంధిత తరగతి ఉపాధ్యాయుడు లేదా తల్లిదండ్రులచే ధ్రువీకరణ చేయించుకున్న వ్యాసాలను న్యూ మున్సిపల్ కాంప్లెక్స్ లో డైమండ్ బేకరీ పక్కన ఉన్న ఎం.ఎస్. మొబైల్స్ లో ఆగస్టు 16వ తేదీ సాయంత్రం 7 గంటల లోపు అందజేయాలని కోరారు. వ్యాసం రాసిన పేపర్ పై భాగంపై పేరు, తండ్రి పేరు, తరగతి, ఫోన్ నెంబర్, స్కూల్ పేరు, పాఠశాల నెంబర్ కచ్చితంగా రాయాలని కోరారు. ఉత్తమ వ్యాసాలను అందించిన విద్యార్థులకు జ్ఞాపికలు, పతకాలను అందజేయనున్నట్లు హమీద్ షేక్ పేర్కొన్నారు.

## భారీవర్షానికి కొట్టుకపోయిన చేపల చెరువు ఇనుప జాలీలు, వలలు

రూ.10 లక్షల ఆస్తి నష్టం



కోదాడ ఆగస్టు 14 (సాక్ష్యం) గత రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలోని సత్యనారాయణ అనే చేపల వ్యాపారికి భారీ నష్టాన్ని మిగిల్చింది. అకాల వర్షాలకు చెరువుకు భారీగా వరదనీరు వచ్చి చేరింది.దీనితో చెరువు కట్ట అలుగుకు ఏర్పాటు చేసిన ఇనుప జాలీలు వరద తాకిడికి కొట్టుకుపోయాయి. చెరువులోని చేపల రక్షణకు ఏర్పాటు చేసిన ఇనుప జాలీలకు పెద్దఎత్తున వరద వచ్చి తాకడంతో పూర్తిగా జాలీలు, వలలు కొట్టుకుపోయ్యయి.దీనితో. ఆ వ్యాపారికి సుమారు 10 లక్షలు విలువైన చేపలు వరదల్లో కొట్టుకుపోయ్యాయని కన్నీటి పరియంతం అయ్యాడు.తనకు జరిగిన నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదుకోవాలని చేపల వ్యాపారి సత్యనారాయణ కోరుతున్నాడు.

## ఎమ్మెల్యే పద్మావతికి ధన్యవాదాలు తెలిపిన కోదాడ పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



కోదాడ ఆగస్టు 14 (సాక్ష్యం) రాష్ట్రంలోని పీఏసీఎస్ పాలకవర్గాల పదవీ కాలం ఆరు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి గురువారం ఎమ్మెల్యే పద్మావతిని కలిసి పుష్పగుచ్ఛం అందించి ధన్యావాదాలు తెలిపారు. పదవీ కాలం పొడిగింపులో కీలకంగా వ్యవహరించిన సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలు శాఖల మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ సొసైటీ వైస్ చైర్మన్ బుడిగం నరేష్ పాల్గొన్నారు

## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖి చేసిన జిల్లా కలెక్టర్

– సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి – జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు14(సాక్ష్యంన్యూస్) నల్గొండ జిల్లా దామరచర్ల నిరంతర వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడితే వెంటనే చికిత్స అందించే విధంగా అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని రిజిస్టర్లు, మందుల స్టాక్ తదితరాలను ఆమె పరిశీలించారు. అనంతరం పి హెచ్ సి డాక్టర్ నాగేశ్వరరావు తో మాట్లాడుతూ నిరంతరం వర్షాలు కురుస్తున్నందున ఒక వేళ ప్రజలు పాము, తేలుకాటు వంటి వాటికి గురై ఆస్పత్రికి వచ్చిన వెంటనే చికిత్స అందించేందుకు ఆంటివీనం, ఇతర మందులు, ఇంజక్షన్ల అందుబాటును అడిగి తెలుసుకున్నారు. దామరచర్ల చుట్టుపక్కల లోతట్టు ప్రాంతమైనందున వర్షాల అనంతరం ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని, ఒకవేళ ఎవరైనా వ్యాధులతో పి హెచ్ సి కి వస్తే తక్షణమే చికిత్స అందించే విధంగా అవసరమైన అన్ని మందులను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు .అలాగే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలను ప్రతి గురువారం వైద్యాధికారి తప్పనిసరిగా సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా జి ఈ ,సీజనల్ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేయాలని ఆదేశించారు.

## వాడపల్లి చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

– అక్రమ రవాణాలకు చెక్ పెట్టాలి – జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి





మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు14(సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లా వాడపల్లి గ్రామం వాడపల్లి చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ మీదుగా బియ్యం, ఇసుక ,యూరియా అక్రమంగా బయటకు వెళ్లకుండా గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. వాడపల్లి చెక్ పోస్ట్ తో పాటు, అన్ని అంతరాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్ట్ లలో పటిష్ట నిఘా పెట్టాలని అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డిని ఆదేశించారు. వాడపల్లి చెక్ పోస్ట్ ద్వారా ఇసుక అక్రమంగా వెళ్ళడానికి వీలులేదని, అలాగే సన్న బియ్యం అక్రమంగా రవాణా కాకూడదని, ఒకవేళ అనుమతి ఉన్న బియ్యం ఇతర ప్రాంతాలకు చెక్ పోస్ట్ మీదుగా వెళుతున్నప్పుడు అందుకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించాలని, ఎక్కడినుండి తీసుకువెళ్తున్నారో బ్యాచులతో సహా తనిఖీ చేయాలని చెప్పారు. జిల్లా నుండి ఎట్టి పరిస్థితుల్లో యూరియా బయటకు వెళ్లకూడదని ఆదేశించారు. తరచు చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఇసుక, మట్టి ,సన్న బియ్యం రవాణా పట్ల అప్రమత్తంగా ఉంటూ సరిహద్దులు దాటి అవతలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం ఇరికిగూడెం వద్ద కృష్ణా నది ప్రవాహాన్ని పరిశీలించారు .రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఇరికిగూడెం ఘాటు వద్ద చేపలు పట్టేందుకు మత్స్యకారులు లోపలికి వెళ్ళవద్దని చెప్పారు. ఘాట్ లోపలికి ఎవరు దిగకుండా సిబ్బందిని ఏర్పాటు చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. రానున్న రెండు మూడు రోజులు ఎవరు నీటిలోకి దిగకుండా అప్రమత్తం చేయాలని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, సహాయ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ జవహార్ లాల్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీ

సన్మానించిన జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు





మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 14(సాక్ష్యం) నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో వైద్య వృత్తిలో ఉంటూ ఎంతో మంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ, తమ ఫౌండేషన్ ద్వారా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల మన్నలను పొందుతున్న జన యేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ పట్టణంలో బుధవారం జరిగిన కెమిస్ట్ అండ్ దృగ్గిస్ట్ అసోసియేషన్ ఎలక్షన్లలో అధ్యక్షులుగా గెలుపొందిన కొంపల్లి గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి శ్రీధర్, కోశాధికారిగా నల్ల మెట్ల నరేష్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహమ్మద్ రషీద్ అహ్మద్ లను జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయముకు ఆహ్వానించి జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యుల తో కలిసి జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కెమిస్ట్రీ సోదరుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సమస్య తెలిసిన వెంటనే పరిష్కరించే దిశగా అడుగులు వేయాలన్నారు. జనయత్రి ఫౌండేషన్ తరపున గెలుపొందిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ అహ్మద్ గారు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు యాదగిరి , పోగుల సందీప్, షాహిర్ రఫీ గా రు శ్రీనివాస్ హుస్సేన్, అమీర్ షరీఫ్, సుధాకర్ సైలాని బాబా, రకీబ్, సోహేల్, నకిరేకంటి కిరణ్, వేణు, చందు, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళతండ గ్రామాన్ని ముంచెత్తిన వరద నీరు

ప్రజల ఇబ్బందులు



కోదాడ ఆగస్టు 14 (సాక్ష్యం) భారీ వర్షాలకు మంగళ్ తండ గ్రామాన్ని వరద నీరు ఇండ్లలోకి వీధుల్లోకి చేరడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న ఎన్ఎస్పీ కాలువ కు వరద నీరు పోటు ఎత్తడంతో ఎన్ఎస్పీ కాల్వ పొంగి గ్రామంలోని ఇండ్లలోకి వీధుల గుండా నీరు ప్రవహించడంతో గ్రామస్తులను ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ఎస్పి కాలువ అధికారులు తూములను కాలువను మరమ్మలు చేయకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని తెలుపుతున్నారు. తూముల వద్ద చెత్తాచెదారం చేరడంతో తూములగుండ నీరు ప్రవహించకుండా గ్రామంలోకి వెళుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇదిలా ఉంటే గ్రామంలో రోగాలు ప్రభలే ప్రమాదం ఉందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గ్రామంలో సరియైన డ్రైనేజీలు లేకపోవడం వలన వరద నీరు రహదారుల గుండా ప్రవహించి ఇండ్లలోకి చేరుతుందని తెలుపుతున్నారు. ఎప్పుడు వర్షం వచ్చినా భయాందోళనకు గురికావలసిన పరిస్థితి నెలకొన్నదని, వర్షాలు వచ్చిన రోజు రాత్రిళ్ళు గ్రామస్తులు లేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని ఇంట్లోకి నీరు రాకుండా కావలి ఉండాలని తెలుపుతున్నారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి ఎన్ఎస్పి కాలువ డ్రైనేజీలను మరమ్మత్తులు చేసి వరద నీరు గ్రామం మీదకు రాకుండా చూడాలని కోరుతున్నారు.

## పేద వృద్ధురాలు దహన సంస్కారాలకు మహిళా సంఘాల ఆర్థిక సహాయం



కోదాడ ఆగస్టు 14 (సాక్ష్యం) సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులో గల కొత్తపల్లి లక్ష్మమ్మ అనే వృద్ధురాలు మృతి చెందినది లక్ష్మమ్మ ఉండటానికి ఇల్లు కూడా లేని నిరుపేద కుటుంబం కావడంతో లక్ష్మమ్మ అంత్యక్రియలకు వార్డులోని సమభావన సంఘాల మహిళలు కొంతమంది వార్డు ప్రజలు ఆర్థిక సహాయం చేసి మరణించిన వృద్ధురాలి భర్త కొత్తపల్లి ముత్తయ్యకు 8850 ఆర్థిక సహాయం చేసి తమ వంతుగా ఆ కుటుంబానికి అండగా నిలిచారు ఈ కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్ చెరుకుపల్లి అఖిల గంధం రాణి సూరపల్లి సత్య కుమారి ఇంకా మహిళా సంఘాల నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గంధం యాదగిరి కాంపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరదనిటితో అవపడని రోడ్ వివేకానంద కాలనీ



మిర్యాలగూడ ఆగస్ట్ 14(సాక్ష్యం) నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో వివేకానంద కాలనీ కి వెళ్లే మార్గంలో ఊపొంగిన వరద నీరు వర్షం పడిన ప్రతిసారి ఇదేపరిస్థితి ప్రతీ సవంత్సరం సొంత డబ్బులు పెట్టి మట్టి రోడ్ వేసిన వర్షాకాలం రాగానే వచ్చే వరద నీటికి మట్టిరోడ్డు కొట్టుకపోతుంది అని భాద వెక్తం చేశారు పలుసార్లు అధికారులు దృష్టికి తీసుకపోయినా పలించని వరం కాలనీ వసనులకు రావాలన్నా పోవాలన్నా తీవ్రయిబంది ఎదురవుతుంది అంటున్నారు ఇప్పటికైనా అధికారులు ఈ విషయం పై దృష్టి పెట్టి ఇక్కడ నీరు ఆగకుండా చేయాలని కాలని వాసులు కోరుకుంటున్నారు.

## సాయిబాబా గుడిలో పూజలు, అన్నదానం



కోదాడ ఆగస్టు 13 (సాక్ష్యం) కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయి శర్మ, దాతలు కమదన యాదగిరిరావు, కమదన శ్రీ సరస్వతి, కమదన సాయి శరణ్య, కమదన శ్రీనివాసరావు, రంగారావు, శరభయ్య, భక్తులు పాల్గొన్నారు.

## పేద ఫ్యామిలీలకు అండగా ఉంటాం

6వ వార్డు మాజీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు



మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 14 (సాక్ష్యం న్యూస్) వార్డులో పేద ఫ్యామిలీలకు తమ వంతుగా సాయం అందించి అండగా ఉంటామని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ మాజీ కౌన్సిలర్ సాదినేని స్రవంతి శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక వార్డు కు చెందిన బదావత్ బిక్ష్య నాయక్ అనారోగ్య సమస్యతో చనిపోగా...వారి ఫ్యామిలీకి 50 కేజీల బియ్యం అందజేసింద్రు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధినేని నాగేశ్వరరావు, మేకల వెంకన్న, నాగరాజు, శివ, రామాచారి, సుధాకర్, సురేష్, వెంకటేశ్వర్లు, యాదగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

- వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు
- ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు
- సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు
- భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో
- రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ

మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్





**మహబూబ్ నగర్ ఆగస్టు 14 (సాక్ష్యం న్యూస్ ) :** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ కె .రామకృష్ణా రావుతో కలసి గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ విజయేందిర బోయిమాట్లాడుతూ హెడ్ క్వార్టర్ అధికారులు, క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఉద్యోగులు తమ తమ కేంద్ర స్థానాల్లో ఉండి పని చేయాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ అధికారులు యూరియా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ వాగుల దగ్గర భారికేడ్లు ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి. సి.ఈ.ఓ. వెంకటరెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ





**జనగామ జిల్లా బ్యూరో'. సాక్ష్యం న్యూస్:** జనగామ పట్టణంలో గురువారం రోజున బోనాల పండుగ కన్నుల పండుగ జరిగింది. బోనాల పండుగను పురస్కరించుకొని ప్రతి గడప గడప నుంచి ప్రతి ఇంటి నుంచి బోనం తీసుకొని వచ్చిన మహిళలు అమ్మవారి దేవాలయంలో బోనం సమర్పించారు. జనగామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి తల్లి దేవాలయంలో మొదలై పోచమ్మ తల్లి మహంకాళి దేవాలయం. అమ్మ బావి ఉప్పలమ్మ తల్లి దేవాలయం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించారు. జనగామ ప్రజలందరినీ పిల్లాపాపలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జనగామ ప్రజలందరినీ చల్లగా చూడు తల్లి అని వేడుకుంటూ బోనాలను అమ్మవారికి సమర్పించారు.

## స్నేహితునీ 2వ వర్ధంతి సందర్బంగా ఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన స్నేహితులు



**నారాయణఖేడ్ ఆగష్టు 14ఆగష్టు 14(సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ మండలం అబ్బేందా గ్రామానికి కీర్తి శేషులు హెచ్. సుధీర్ గారి 2వ వర్ధంతి సందర్భంగా సుధీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొని నారాయణ ఖేడ్ బ్లడ్ డోనర్స్ ప్రధాన కార్యదర్శి మునీర్ 46 సార్లు రక్తదానం చేయడం జరిగింది. రేగోడ్ మండలం టీ.లింగంపల్లి గ్రామానికి చెందిన శాంరాయినోళ్ళ సంతోష్ రావు పాటిల్ నారాయణఖేడ్ బ్లడ్ డోనార్స్ సభ్యుల మోటివేషన్ తో యువకులు అమృత్ రావు,సంబాజీ రావు, నితీష్ రావు, బస్వరాజ్, గోవింద్ రావు, నవీన్ రావు,రాహుల్ రావు,నర్సింగ్ రావు, సాయిరాం రావు రక్తదానం చేశారు ఈ సందర్భంగా నారాయణ ఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు మొహమ్మద్ ముజాహెద్ చిస్తీ మాట్లాడుతుహృదయ సంబంధిత సమస్యల నివారణకు,కొత్త రక్తం ఏర్పడి వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, ముఖ్యంగా ఆపదలో ఉన్న వారికి అత్యవసర చికిత్సల కొరకు మన రక్తం ఉపయోగపడి మరొకరికి ప్రాణదానం అయ్యే అవకాశం ఉంటుందని, కార్యక్రమాన్ని నిర్వహించిన సుధీర్ మిత్రులకు వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు ఈకార్యక్రమంలో, నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు సంతోష్ రావు,ఓం ప్రకాష్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది విజయ్, జగన్, స్టాఫ్ నర్స్ లత తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ మండల కేంద్రంలో హర్ ఘర్ తీరంగా ర్యాలీ



**నారాయణఖేడ్ ఆగష్టు 14( సాక్ష్యం న్యూస్ )** ఈరోజు బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తీరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు పత్రీ రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ మాట్లాడుతూ యువతలో జాతీయత, దేశభక్తి పెంపొందించాలని, దేశ ఐక్యతలో భాగంగా దేశాన్ని గౌరవించాలని,పేద, ధనికులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు.ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించడానికి, భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మరింత ఘనంగా జరుపుకోవడానికి ఈ ర్యాలీ దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ అశోక్ గౌడ్, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్,మేకల జ్ఞానేశ్వర్, వెంకటేష్, వెంకట్ రెడ్డి, లోకేష్,భూంరాజ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## నీరుడి బాలమ్మ కుటుంబానికి ఆర్థికసహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పోతుల బోగూడ గ్రామంలో నిరుడి నర్సింలు తల్లి నీరుడి బాలమ్మ మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పత్రాల ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,స్వామి గౌడ్,పందుల వెంకటేష్,గద్దె శ్రీకాంత్,గద్దె నెల్లూరు,వెంకటేష్,దుర్గయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం: హరీష్‌రావు



**వరంగల్ ఆగష్టు 14(సాక్ష్యం న్యూస్ ) :** రైతులు తీసుకున్న రూ.2 లక్షలు పైన రుణాలను ప్రభుత్వం మాఫీ చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని,దీనిపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసి రైతులకు తగిన న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని మాజీ మంత్రి ,భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. గీసుకొండ మండలంలోని కోనమాకుల గ్రామంలో గీసుకొండ, సంగమ్ మండలాల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. వినాయక నిమజ్జనం తర్వాత స్థానిక ఎన్నికలు వస్తాయని.. కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. భూభారతి ద్వారా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, గీసుకొండ సంగెం మండలాల నేతలు, వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చెరున్ చింతం సదానందం ,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అప్పుడే బొడుప్పల్‌ల్లో మొదలైన పంద్రాగస్టు వేడుకలు

– మువ్వన్నెల జెండాతో ఆకట్టుకున్న చిన్నారి ప్రతిష్ట



**సికింద్రాబాద్, ఆగస్టు 14 (సాక్ష్యం)...** స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారులు అప్పుడే సందడి చేస్తున్నారు. మువ్వన్నెల జెండాను పట్టుకొని కాలనీ, బస్తీల్లో తిరుగుతూ తమ దేశభక్తిని చాటుకుంటున్నారు. అందులో భాగంగా బోడుప్పల్ శ్రీనివాస కాలనీకి చెందిన మహేష్ సుప్రియ కూతురు ప్రతిష్ట మువ్వన్నెల జెండాను పట్టుకొని కాలనీలో తిరుగుతూ పలువురిని ఆకట్టుకున్నారు.

## రోడ్ సేఫ్టీ ఫర్ చిల్డ్రన్ అవగాహన కల్పించిన ట్రాఫిక్ పోలీసులు



**శేరిలింగంపల్లి, సాక్ష్యం** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ సేఫ్టీ ఫర్ చిల్డ్రన్ అనే కార్యక్రమాన్నీ సాధన స్కూల్ విద్యార్థులకు రోడ్ సేఫ్టీ గురించి మోటివేషన్ ట్రాఫిక్ అవగాహన కల్పిస్తూ గచ్చిబౌలి ట్రాఫిక్ సీఐ ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థికి ట్రాఫిక్ అవగాహన ఉండాలని సంకల్పంతో ట్రాఫిక్ హెూంగార్డ్ అశోక్ కుమార్ స్కూల్ బస్సులో వెళ్లి విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని గచ్చిబౌలి పోలీస్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది నిర్వహించారు.

## గొర్రెలు గొర్రెల కాపరులను కాపాడిన అడిషనల్ కలెక్టర్ రెస్క్యూ టీం



**మహబూబ్ నగర్ ఆగస్టు 14 (సాక్ష్యం న్యూస్ )** గొర్రెలు గొర్రెల కాపరులను అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, రెస్క్యూ టీం సహాయంతో కాపాడారు. గత మూడు రోజుల వరకు నుంచి కురుస్తున్న వర్షాల కారణముగా పెద్దమ్మ వాగు మరియు కప్పెట వాగు నీటి ప్రవాహం పెరగడం వలన గురు వారం ఉదయం పోల్కంపల్లి గ్రామము సంబంధించిన గొర్ల కాపర్లు పది మంది మరియు 800 గొర్రెలు నీటి మధ్యలో చిక్కుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఉదయం 8 గంటల నుంచి పోల్కంపల్లి గ్రామానికి వెళ్ళి సంగటన జరిగిన ప్రదేశం వెళ్ళి జిల్లా ఫైర్ అధికారి కిషోర్, మూసాపేట తహసీల్దార్ రాజు మరియు సీ ఐ ఎస్ఐ పోలీస్ తో కలిసి గ్రామ యువకుల సహకారముతో 10 మంది గొర్రెల కాపారులను 800 గొర్రెలను ఎలాంటి ప్రమాదం లేకుండా సూరక్షితముగా కాపాడటం జరిగింది. మహబూబ్ నగర్ నుంచి రెండు బోట్ లను తెప్పించడం జరిగింది. తెలంగాణ ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి 10 మంది సిబ్బంది ఇందులో పాల్గొన్నారు.

## మెరుగైన భవిష్యత్తు వైపు సాగాలి



**ఖానాపురం (సాక్ష్యం న్యూస్ ) :** స్వతంత్ర భారతదేశాన్ని మనకి అందించి సమరయోధుల స్వాతంత్ర్య త్యాగాలను గుర్తించాలి. వారి సంకల్పాన్ని మీ మన సంకల్పంగా బలోపేతం చేస్తూ.. మెరుగైన భవిష్యత్తు వైపు సాగాలి. త్రివర్ణ పతాకంలోని మూడు రంగులు దేశ ఐక్యతను, ధైర్యాన్ని, శాంతిని సూచిస్తుంది. కాబట్టి అందరినీ ఐక్యం చేసుకుంటూ ముందుకు సాగాలి. ఈసందర్భంగా భారత పౌరులందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఖానాపురం మండల వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ ఎస్. శ్రీలక్ష్మి.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట జిల్లా (సాక్ష్యం న్యూస్ ) : ఆగస్టు14:** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలంలోని బూనీడు వాగు,దుప్పటి గట్టు,కొత్తపల్లి వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను డిఎస్పి నల్లపు లింగయ్య, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ లు పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... వాగులు,కుంటలు నిండి పొంగిపొర్లుతున్నందున మరియు రోడ్ల పై నీటి ప్రవాహం కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు వాగులు, చెరువులు, నదుల దగ్గరికి వెళ్లకుండా,పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా,సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.అక్కడ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నా, ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లేదా 24౹7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవసరంగా వాహనాలు, పాదచారులు వెళ్లకుండా, అధికారుల సూచనలు పాటించాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





## దేశ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలి



**ఖానాపురం (సాక్ష్యం న్యూస్ ) :** స్వతంత్ర్య భారతదేశం కలను సాకారం చేసేందుకు ఎందరో తమ ప్రాణాలను పణంగా పెట్టారు. అందుకే ఈ స్వాతంత్ర్య దినోత్సవం రోజున అమరవీరుల త్యాగాలను కచ్చితంగా గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. దేశ పురోగతికి మనం అందరం కృషి చేయాలి. త్రివర్ణం మన ఐక్యత, ధైర్యం, శాంతికి ప్రతీక. దేశభక్తి ఒక్కరోజులో చూపించేంది కాదు. ఒక్క భావనకు పరిమితం కాదు. అది మన ఉనికి. మనలో ఒక భాగం. మన జెండాకి ఉన్న గౌరవం, మనలో ఉండాలి. మనమూ దేశ గౌరవాన్ని అంత ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలి. 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు ఖానాపురం మండల ట్రాన్స్ కో ఏఈ మంగమ్మ.

## స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి స్మారకార్థం రక్తదాన శిబిరం

బిఆర్ఎస్ శివంపేట్ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్

**సాక్ష్యం న్యూస్, శివంపేట.** కీర్తిశేషులు స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ఉదయం 10 గంటలకు నర్సాపూర్ లోని సాయి కంజర్ల ఫంక్షన్ హాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం , నర్సాపూర్ నియోజక వర్గంలోని పదవ తరగతి లో వివిధ మండలాల ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థిని విద్యా ర్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుంది. బిఆర్ఎస్ శివంపేట్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణా గౌడ్ మాట్లాడుతూ కార్యక్రమానికి మండలంలోని యువకులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు



## నూతన షాపును ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు



**పెబ్బేరు ఆగస్టు14 (సాక్ష్యం న్యూస్ ) :** పెబ్బేరు పట్టణంలో రాము ఏళ్లస్వామి బ్రదర్స్ నూతనంగా ఏర్పాటు చేసిన వీల్ అలైన్మెంట్ %ఉ% వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించిన లిమాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే యువత స్వయం ఉపాధి ఎంచుకోవాలన్నారు. మాజీ మంత్రి గారి వెంటపెబ్బేరు మండల అధ్యక్షుడు వనం రాములు యాదవ్, పట్టణం అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, పెబ్బేరు మండల మున్సిపల్ వైస్ ఛైర్మన్ కర్రె స్వామి, నాయకులు సత్యా రెడ్డి, వడ్డే ఈశ్వర్, రాజశేఖర్, శంకర్ నాయుడు, ఎద్దుల సాయినాథ్, విశ్వరూపం మధు, గుడిసె వేణు యాదవ్, వెంకటేష్, మూర్తి, లక్ష్మణ్, తరుణ్, మహేందర్, వినోద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సంతృప్తికి మార్గం

''ఎవరైతే మనఃప్రసన్నతను పొందుతారో... తక్షణం వారి దుఃఖాలన్నీ నశిస్తాయి. ప్రసన్నచిత్తుడైన యోగి బుద్ధి ఇతర విషయాలన్నిటి నుంచి వైదొలగి, పరమాత్మ పట్ల మాత్రమే పూర్తిగా స్థిరపడుతుంది'' అని శ్రీకృష్ణుడు చెబుతున్నాడు. మన కోరికలన్నీ తీరిన తరువాత... మనం సంతుష్టి చెంది, సుఖాన్ని పొందుతామనీ, దుఃఖాన్ని దూరం చేసుకుంటామనీ భావిస్తూ ఉంటాం. కానీ మొదట సంతుష్టి చెందాలనీ, ఆ తరువాత మిగిలినవన్నీ వాటంతట అవే అనుసరిస్తాయనీ శ్రీకృష్ణుడు బోధిస్తున్నాడు.ఉదాహరణకు మనకు జ్వరం, శరీర అవయవాల్లో నొప్పులు తదితర లక్షణాలు ఉంటే... మనం ఆరోగ్యంగా లేమని నిర్ధారించుకుంటాం. ఈ లక్షణాల మూలాలకు చికిత్స చేయకుండా వాటిని అణచివెయ్యడం వల్ల ఆరోగ్యం కుదుటపడదు. పోషకాహారం, మంచి నిద్ర, వ్యాయామం లాంటివి మనకు మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. అదే విధంగా అసంతృప్తికి కారణమైన భయం, క్రోధం, ద్వేషం లాంటివి మనలో సంతృప్తి లేకపోవడాన్ని సూచిస్తాయి. వాటిని కృత్రిమంగా అణచివేయడం వల్ల మనకు సంతృప్తి లభించదు. క్రోధాన్ని, ద్వేషాన్ని అణచివేసి, సమాజంలో ఆమోదయోగ్యమైన ప్రవర్తనను ప్రదర్శించడానికి అనేక శీఘ్ర పరిష్కారాలు ఉన్నాయి. ప్రస్తుతకాలంలో కూడా అవి ఆచరణలో ఉన్నాయి. కానీ ఈ లక్షణాల్ని అణచివేస్తే...

కొంతసేపటి తరువాత మరింత శక్తితో తిరిగి వస్తాయి. ఉదాహరణకు మన బాస్ మీద అణచిపెట్టుకున్న కోపం తరచుగా కింది ఉద్యోగులు లేదా కుటుంబ సభ్యుల మీద వ్యక్తమవుతుంది. ఈ ప్రపంచం తాలూకు ద్వంద్వ స్వభావం గురించి తెలుసుకోవడం, కర్మ ఫలం ఆశించకుండా కర్మను ఆచరించాలనే అవగాహన, త్రిగుణాలే మన కర్మలకు, ఆలోచనలకు భావాలకు అసలైన కర్తలనీ, మనం కేవలం సాక్షులం మాత్రమేననీ గుర్తించడం... ఇదీ సంతృప్తికి మార్గం.మన నిజ స్వరూపమైన అంతరాత్మ ఎల్లప్పుడూ సంతుష్టిగా ఉంటుంది. తాడు, పాము ఉదాహరణలో... తాడులో పామును చూసినట్టు మనలో వ్యక్తమయ్యే దానితో మనల్ని జత చేసుకొని, అసంతృప్తికి లోనవుతాం. ఈ దుఃఖం నుంచి విముక్తి పొందాడానికి శ్రీకృష్ణుడు మనల్ని 'ఆత్మవాన్', 'ఆత్మారామన్'... అంటే ఆత్మతో తాదాత్మ్యం చెందాలని సూచిస్తున్నాడు. ఇది దుఃఖాల అణచివేత కాదు. వాటిని సాక్షిగా చూస్తూ ఉండే సామర్థ్యాన్ని సంపాదించుకోవడం.







# కుండలినీ శక్తి నిజంగానే ఉందా?

జిడ్డు కృష్ణమూర్తి ఉపన్యాసాల్లో, సంభాషణలలో 'చైతన్యం' అతి ముఖ్యమైన అంశం. 'యోగః చిత్త వృత్తి నిరోధః' అని పతంజలి మహర్షి అష్టాంగ యోగాన్ని నిర్వచించాడు. చైతన్యంలో పుట్టి, నిరంతరం చలనంలో ఉండే వృత్తుల్ని నిరోధించడాన్ని, అంటే... వాటిని అరికట్టే లేదా నిర్మూలించే సాధనను 'యోగం'జిడ్డు కృష్ణమూర్తి ఉపన్యాసాల్లో, సంభాషణలలో 'చైతన్యం' అతి ముఖ్యమైన అంశం. 'యోగః చిత్త వృత్తి నిరోధః' అని పతంజలి మహర్షి అష్టాంగ యోగాన్ని నిర్వచించాడు. చైతన్యంలో పుట్టి, నిరంతరం చలనంలో ఉండే వృత్తుల్ని నిరోధించడాన్ని, అంటే...

వాటిని అరికట్టే లేదా నిర్మూలించే సాధనను 'యోగం' అంటారని అర్థం. అయితే 'చిత్తం అంటే ఏమిటి?' అనే ప్రశ్నకు పతంజలి యోగసూత్రాల్లో మనకు జవాబు దొరకదు. 'నేను ఎవరిని?', 'ఈ ప్రపంచం ఏమిటి?' అనే రెండు మౌలికమైన ప్రశ్నలు అర్థం కావాలంటే... చైతన్యం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. కాబట్టి చిత్తం లేదా చైతన్యం ప్రాక్పశ్చిమ తత్త్వశాస్త్రాలలో అతి ముఖ్యమైన విషయం. మన అనుభవాలన్నిటికీ ఇదే రంగస్థలం. పాయసంలో రుచిని, గులాబీలో పరిమళాన్ని, వేణునాదంలో మాధుర్యాన్ని, ఉదయిస్తున్న సూర్యుడిలో రంగులను జ్ఞానేంద్రియాలు గ్రహిస్తున్నప్పటికీ... అవి అనుభవం అయ్యేది చైతన్యంలోనే. మన సంకల్పాలకు, ఆలోచనలకు, రాగద్వేషాలకు, సుఖదుఃఖాలకు, వినయం, మదం లాంటి గుణాలకు చైతన్యమే వేదిక. దీని పర్యాయ పదాలైన 'మనసు, బుద్ధి, చిత్తం, హృదయం' లాంటివి మన మాటల్లో తరచు దొర్లుతూ ఉంటాయి.

### అది కేవలం ఒక మిష

ఆధ్యాత్మిక సాధన అంతా చైతన్యపరమైనదే. మనిషి చైతన్యంలో కుండలినీ అనే అనంతమైన శక్తి ఒకటి ఉంటుంది, దాన్ని సాధన ద్వారా మేల్కొల్పవచ్చునని మన సంప్రదాయం చెబుతోంది. ''కుండలినీ శక్తి నిజంగానే ఉంటుందా?...'' కృష్ణమూర్తితో జరిపిన సంభాషణల్లో పుపుల్ జయకర్ లాటి మేధావులు ఈ ప్రశ్న వేశారు. ''అవును, చైతన్యంలో అనంతమైన, నిత్యనూతనమైన, అక్షయమైన శక్తి ఒకటి ఉంటుంది'' అనేది కృష్ణమూర్తి జవాబు. ''అయితే మనకు అనంతమైన ఈ చైతన్యంలో ఒక చిన్న భాగం మాత్రమే అందుబాటులో ఉంటుంది. 'నేను' అనే అహంభావం, అది సృష్టించిన 'నేను-నువ్వు' అనే విభజన (అంటే ద్వైతం), ఆ 'నేను' చుట్టూ పేరుకున్న కుహనా మనుగడ... ఇవన్నీ చైతన్యాన్ని ఆవరిస్తాయి. అందువల్ల మనకు మన చైతన్యం సంపూర్ణంగా అందుబాటులో ఉండదు. చైతన్యాన్ని శుభ్రపరిస్తే ఈ శక్తి మేలుకొనే అవకాశం ఉంటుంది. సంప్రదాయం చెప్పే సాధన అందుకు పనికిరాదు'' అంటారు కృష్ణమూర్తి. అబద్ధాలు, అవినీతి, అసూయ లాంటి వాటితో నిండిన జీవితాన్ని గడుపుతూ కుండలినీ శక్తిని మేల్కొల్పాలనే ఉద్దేశం హాస్యాస్పదం, కేవలం ఆధ్యాత్మిక వ్యాపారానికి ఒక మిష. చైతన్యాన్ని సంపూర్ణంగా శుభ్రపరచడం ఒక్కటే ఈ శక్తిని మేలుకొలుపగలిగే మార్గం. అంటే దానిలో ఎలాటి ఆలోచనలకు, జ్ఞాపకాలకు... అంటే గతంతో ముడిపడిన అనుభవాలకు, సంకల్పాలకు, మంత్రాలకు, ఉపదేశాలకు, జపాలకు (ఇవన్నీ ఆలోచనల ప్రతిరూపాలే)... చివరకు 'కుండలినీ శక్తిని మేలుకొలపాలి' అనే ఆలోచనకు కూడా తావు లేకుండా చూడాలి.



### నిరంతర ప్రక్రియ

చైతన్యాన్ని శుభ్రపరిచే ఈ ప్రక్రియను 'ధ్యానం' (మెడిటేషన్) అంటారు కృష్ణమూర్తి. ఈ ధ్యానం పక్షమో, మాసమో, ఆరునెలలో చేసే పునశ్చరణ కాదు. ఇది 24 గంటలూ నిర్విరామంగా, అత్యంతమైన అప్రమత్తతతో జరిగే మానసిక ప్రక్రియ. చైతన్యాన్ని సంపూర్ణంగా శుభ్రపరచడం వరకే మన ప్రయత్నం పరిమితమై ఉంటుంది. కుండలినీ శక్తి తాలూకు జాగృతి మన చేతిలో ఉండదు. ఇంటిని శుభ్రం చేసి కిటికీలు, తలుపులు తెరిస్తే గాలి లోపలికి వచ్చే అవకాశం ఉంటుంది. గాలిని మనం నిర్బంధించలేం. కుండలినీ శక్తి కూడా అంతే.

# వ్యాసుల తరువాత దాసులే...

మహా భక్తుడుగా, సంకీర్తనా చార్యుడిగా అద్వితీయమైన స్థానాన్ని పొందిన మహనీయుడు శ్రీ పురందరదాసు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారాంశాన్ని సాధారణ ప్రజలకు అర్థం అయ్యేలా ... సరళమైన కన్నడ భాషలో ఆయన అందించాడు. పురందరదాసు రచన... మహా భక్తుడుగా, సంకీర్తనా చార్యుడిగా అద్వితీయమైన స్థానాన్ని పొందిన మహనీయుడు శ్రీ పురందరదాసు. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారాంశాన్ని సాధారణ ప్రజలకు అర్థం అయ్యేలా ... సరళమైన కన్నడ భాషలో ఆయన అందించాడు. పురందరదాసు రచన... అద్భుతమైన సంగీతం, సరళమైన సాహిత్యం, ఆధ్యాత్మిక జ్ఞానాల అపూర్వ సంగమం. భౌతికమైన సంపదలకన్నా భక్తి తత్పరత, జ్ఞానం గొప్పవని బోధించిన ఆయన జననం... దైవ సంకల్పం.

భగవంతుడి ఆజ్ఞ మేరకు... నారదుడు తాను రచించిన భక్తి సూత్రాలను ఆచరణలోకి తేవడానికి.... శ్రీనివాసనాయకుడుగా ఈ భూమి మీద అవతరించాడు. ధన సంపాదనే ధ్యేయంగా, లోభిత్వంతో... నవకోటి నారాయణుడిగా కోట్లకు పడగలెత్తిన శ్రీనివాస నాయకుడు.... ఒక చిన్న ఘటనతో భక్తి, జ్ఞాన, వైరాగ్యాలే అసలైన సిరిసంపదలని సమాజానికి తెలియజేసే పురందరదాసుగా మారాడు. జగన్నాటక సూత్రధారి అయిన శ్రీహరి... స్వయంగా బ్రాహ్మణ రూపంలో వచ్చినా, ఆయనను సామాన్య యాచకుడిగా భావించి, ఆరు నెలలపాటు వాకిలిలో నిలబెట్టాడు శ్రీనివాసనాయకుడు. ఆ తరువాత తన తప్పును తెలుసుకొని, విరక్త శిఖామణిగా మారాడు. శ్రీవ్యాసరాయల నుంచి సకల శాస్త్రార్థ ఉపదేశాలను పొందాడు, భక్తితో పాడి శ్రీకృష్ణునితో నాట్యం చేయించాడు.

### ఎవరి భాగ్యం గొప్పది?

కర్ణాటక శాస్త్రీయ సంగీత పితామహుడు అనిపించుకున్న పురందరదాసుకు, విజయనగర సామ్రాజ్యానికి ఎనలేని అనుబంధం. ఆయన కాలంలో శ్రీకృష్ణదేవరాయలు విజయనగర చక్రవర్తిగా పాలన సాగించేవాడు. తన రాజ్యంలో పేరుమోసిన వ్యాపారి ఒకరు... రాత్రికి రాత్రి సర్వస్వాన్ని దానం చేసి, హరిదాసుగా మారాడనీ, ఎన్నో దివ్యమైన తత్త్వాలు ఉపదేశిస్తున్నాడని, మహిమాన్వితుడని రాయలు విన్నాడు. ఆయనను స్వయంగా చూడాలని వ్యాసరాయల మఠానికి వచ్చాడు. వ్యాసరాయలు... పురందర, కనకదాసులతో భజనలో ఉన్నారు. రాయలు దేవాలయ మండపంలో కూర్చున్నాడు. పూజలో, భజనలో లీనమై, భావసమాధిలో మునిగిపోయిన వారు అతని రాకను గమనించలేదు. ఆ తాదాత్మ్యత నుంచి బయటకు వచ్చిన తరువాత... రాయలను కుశల ప్రశ్నలు వేశారు. తన సుకృతం వల్ల యతులను, హరిదాసులను చూసే భాగ్యం కలిగిందని, పురందరదాసు వృత్తాంతం విని వచ్చానని రాయలు తెలిపాడు. తరువాత పురందరదాసును తనతోపాటు ఏకాంతానికి తీసుకువెళ్ళి, ఆయన అనుభవాలన్నీ విన్న రాయలు భక్తితో, ఆనందంతో పరవశుడయ్యాడు. అప్పుడు పురందరదాసు వైరాగ్యాన్ని వినోదంతో మిశ్రమం చేసి... 'నిమ్మ భాగ్య దొడ్డదో, నమ్మ భాగ్య దొడ్డదో?' (మీ భాగ్యం గొప్పదా? మా భాగ్యం గొప్పదా?) అంటూ భగవన్నామ సంకీర్తన చేశాడు.





''రాజ్య సంపదకు చోరులు, శత్రువుల భయం ఉంటుందేమో కానీ... మా రామ నామ సంపదకు ఎలాంటి భయం లేదు. ధాన్యం, బెల్లం, నెయ్యి లాంటి సరుకులు చెడిపోతాయేమోననే చింత ఉండవచ్చు, 'హరినామామృతం' అనే సరుకు విషయంలో ఏ చింతా ఉండదు. మీ భాగ్యం లక్ష్మీదేవి అయితే... మా భాగ్యం నారాయణుడు. మన అందరి బాగ్యం పురందర విఠలుడు'' అని పాడాడు. రాయలు పరమానందం చెంది... పురందరదాసును సత్కరించాడు. రాయలు ఇచ్చిన ఆభరణాలను, వస్త్రాలను, కానుకలను పేదలకు పురందరదాసు దానం ఇచ్చాడు. ఇది తెలుసుకున్న శ్రీకృష్ణదేవదాయలు బాధ పడగా... ''కృష్ణరాయా! వాటిని నేను అలంకరించుకుంటే హరికి ప్రీతిపాత్రం కాదు. అందుకే వాటిని ఆ హరికే సమర్పించాను'' అని వివరించాడు. దీనితో రాయలుకు పురందరదాసు మీద గౌరవం మరింత పెరిగింది.

### అంతటా నెలకొన్న దేవుడొక్కడే...

'మానవ జన్మ దొడ్డదో' అనే కృతిలో మానవజన్మ విశిష్టతను అందరూ తెలుసుకోవాలనీ, దాన్ని వృథా చేసుకోవద్దనీ పురందరదాసు హెచ్చరిస్తారు. ఆయన కీర్తనలలో వైవిధ్యం ఊహాతీతం. భక్తి, విరక్తి, లాలిపాటలు, దేవతా/ క్షేత్ర వర్ణన, వ్యాపారం, సామాజిక బాధ్యత, విమర్శ... ఇలా అన్ని అంశాల గురించీ ఆయన కీర్తనలు ఉంటాయి. ఒకసారి కొంతమంది ముస్లిం యువకులు ఆయనను ఉరుసుకు ఆహ్వానించి దేవునిమీద పాట పాడమని కోరినప్పుడు... అంతటా నెలకొని ఉన్న దేవుడు ఒకడే అంటూ 'క్లాహుస్సేన్ బాహుస్సేన్ ' అనే కీర్తనలో దశావతార స్తుతి చేసి, అక్కడ ఉన్న ముస్లింల మనసును గెలిచారు. పరమత సహనం ఆవశ్యకతను తెలియజేశారు. పురందరదాసు రచించిన కృతుల గొప్పదనం ఎంతటిదంటే 'వ్యాసుల (వ్యాసభగవానులు) తరువాత దాసులే' అని ఆయన ప్రసిద్ధి చెందారు. వ్యాసరాయలవారు... శ్రీమధ్వాచార్యుల సర్వమూల గ్రంథాలతోపాటు... పురందరదాసు కృతులను వ్యాసపీఠం మీద ఉంచి... రెండిటికీ సమానమైన గౌరవం ఇచ్చేవారు.ఆయన సాహిత్య ఔన్నత్యానికి ఇది నిదర్శనం.

### కర్ణాటక సంగీతానికి పునాది

సాక్షాత్తూ నారదుడే పురందరదాసు అయినందున ఆయన సంగీత స్థాయి అనుపమానంగా ఉంటుంది. ఆ కాలంలో కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందే విద్యార్థులకు వ్యవస్థీకృతమైన పద్ధతి ఉండేది కాదు. పదిహేనవ మేళకర్త రాగమైన మాయామాళవగౌళ రాగాన్ని... ఆదిరాగంగా చేసుకొని, సంగీత శిక్షణ కోసం దాన్ని సిద్ధపరిచారు. విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా... మలహరి రాగంలో పిళ్ళారి గీతాలు రచించారు. ఈ విధంగా కర్ణాటక సంగీతానికి భద్రమైన పునాది వేసి, దాని మీద సుస్థిరమైన కట్టడాన్ని పురందరదాసు నిర్మించారు. ప్రతి సంవత్సరం పుష్య మాస అమావాస్యనాడు వచ్చే వారి పుణ్యతిథిని సద్భక్తులందరూ అత్యంత వైభవంగా జరుపుకొని పునీతులవుతారు. దాసశ్రేష్టుడైన పురందరదాసు నామస్మరణతో అభీష్టాలు నెరవేరుతాయనేది భక్తుల విశ్వాసం.

# పెంచల్ రెడ్డి జీవిత కథతో రూపొందిన "ఆపద్బాంధవుడు" చిత్రం సమాజంలో చైతన్యం తీసుకొస్తుంది

– డైరెక్టర్ భీమగాని సుధాకర్ గౌడ్

శ్రీ లక్ష్మి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై పలు బాలల చిత్రాలు రూపొందించి ప్రేక్షకుల ఆదరణతో పాటు ప్రతిష్టాత్మక అవార్డ్ లు దక్కించుకు న్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన రచనా, దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం "ఆపద్బాంధవుడు" శ్రీ పెంచల్ రెడ్డి. డి. లీలావతి నిర్మించారు. ఈ చిత్రంలో పెంచల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఝాన్సీ, ప్రతిమ, నాగేశ్వరరావు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ప్రెస్ మీట్ ను ఈ రోజు హైదరాబాద్ ఫిలించాంబర్ లో నిర్వహించారు .



ఈ కార్యక్రమంలో దర్శకుడు భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ – వ్యాపారం, కుటుంబం, సమాజ సేవ.. ఈ మూడింటిని సమన్వయం చేసుకుంటూ సేవా రత్నగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి శ్రీ పెంచల్ రెడ్డి గారు. ఆయన నాకు ఎంతో కాలంగా తెలుసు. దర్శకులుగా మనం సమాజం నుంచి, మన చుట్టూ ఉన్న వాళ్ల దగ్గర నుంచే స్ఫూర్తి పొందుతాం. అలా మీ జీవితం ఆధారంగా లఘు చిత్రం రూపొందించాలని ఉంది అని అడిగినప్పుడు ఆయన నాకంటే గొప్పవాళ్లు ఎంతోమంది ఉన్నారు, నాకంటే ఎక్కువగా సేవ చేసిన వాళ్లున్నారు అని తిరస్కరించేవారు. చివరిసారి ప్రయత్నం చేసినప్పుడు మాత్రం మౌనంగా ఉండిపోయారు. ఆయన మౌనాన్నే అంగీకారంగా తీసుకుని నేను "ఆపద్బాంధవుడు" చిత్రాన్ని రూపొందించాను. ఈ చిత్రంలో ఆయన నటించడం విశేషం. నేనూ ఆయన మిత్రుడిగా నటించాను. ఇది సజీవ పాత్రలతో సాగే ఫిలిం. దీన్ని బయోపిక్ లా, లైవ్ గా, సరికొత్త పద్ధతిలో తెరకెక్కించాం. నేటి బాలలే రేపటి పౌరులు అని నమ్మే నేను గతంలో ఆదిత్య క్రియేటివ్ జీనియస్, విక్కీస్ డ్రీమ్, డాక్టర్ గౌతమ్, అభినవ్ వంటి చిల్డ్రన్ ఫిలింస్ చేశాను. ఇప్పుడు మాస్టర్ సంకల్ప్ అనే చిల్డ్రన్ ఫిలిం చేశాం. సెప్టెంబర్ 5న ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుపుతున్నాం. వయసైన పెద్దవాళ్లు కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై వృద్ధాశ్రమాల్లో గడుపుతున్నారు. వయోధికులు తమ సంపాదనను కేవలం వారసులకే కాకుండా కొంత సమాజ సేవకు ఉపయోగిస్తే ఎంతో ఆత్మసంతృప్తి పొందుతారు. అలాంటి ఆత్మ సాక్షాత్కారం పొందిన వ్యక్తి పెంచల్ రెడ్డి గారు. "ఆపద్బాంధ వుడు" చిత్రాన్ని ఎన్నో ఇనిస్టిట్యూషన్స్ లో ప్రదర్శించాం. వాళ్లందరి దగ్గర నుంచి ప్రశంసలు దక్కాయి. ఈ లఘు చిత్రం ప్రేక్షకుల్లో, సమాజంలో చైతన్యం తీసుకొస్తుంది. పెంచల్ రెడ్డి గారి లాంటి సమాజ సేవకులు ముందుకొచ్చినప్పుడే ఈ దేశం బాగుపడుతుంది. ఆయన పేద విద్యార్థులు, అన్నార్థులు, పేద మహిళలు..ఇలా ఎంతోమందిని ఛారిటీ ద్వారా ఆదుకున్నారు. "ఆపద్బాంధవుడు" వంటి సజీవ చిత్రాన్ని ఏపీ, తెలంగాణ, ఇండియన్ గవర్నమెంట్స్ అనుమతి ఇచ్చి వాలెంటరీ ఆర్గనైజేషన్స్ ద్వారా ప్రదర్శిస్తే ఎంతోమందిలో సేవాభావం కలిగించినవారం అవుతాం. విద్యార్థుల్లో, యువకుల్లో కూడా మనమూ పెంచల్ రెడ్డి గారిలా సేవ చేయాలనే స్ఫూర్తి కలుగుతుంది. శ్రీ లక్ష్మి ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై ఏవో కమర్షియల్ సినిమా తీయొచ్చు, డబ్బు చేసుకోవచ్చు. కానీ డబ్బు కంటే సమాజానికి ఒక మంచిని చెప్పే సినిమా చేయడం ముఖ్యమని భావించాం అన్నారు.

సేవా రత్న శ్రీ పెంచల్ రెడ్డి మాట్లాడుతూ – మాది వ్యవసాయ కుటుంబం. నేను చిన్న వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చాను. జీవీకే కంపెనీ లో చిన్న ఉద్యోగిగా చేరి అంచలంచెలుగా ఎదిగాను. నా సంపాదనలో 50 శాతం విరాళాల రూపంలో సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నాను. ఈ సేవా కార్యక్రమాలే నాకు ఎంతో ఆత్మ సంతృప్తి ఇస్తున్నాయి. స్కూల్స్, కాలేజెస్, టెంపుల్స్, సీనియర్ సిటిజన్స్ అందరికి సహాయం చేస్తున్నాను. డైరెక్టర్ భీమగాని సుధాకర్ గౌడ్ గారు నా బయోపిక్ ని సినిమా రూపంలో తీస్తానన్నప్పుడు వద్దన్నాను. కానీ అయన వదలకుండా నన్ను ఒప్పించి సినిమా మొదలుపెట్టారు. నా శ్రీమతి లీలావతి ఈ చిత్రాన్ని నిర్మించారు. నా జీవిత కథను సజీవ చిత్ర రూపంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్న దర్శకులు భీమగాని సుధాకర్ గౌడ్ గారికి నా ధన్యవాదాలు తెలియచే స్తున్నా. ఆపద్బాంధవుడు లఘు చిత్రం ప్రేక్షకులకు స్ఫూర్తి కలిగించి, సేవా కార్యక్రమాలు చేయాలనే చైతన్యాన్ని కలిగిస్తుందని ఆశిస్తున్నా. అన్నారు.

# సైమా సక్సెస్ ఫుల్ గా 13వ ఎడిషన్ కి చేరుకోవడం చాలా ఆనందంగా వుంది

## నేషనల్ అవార్డ్ విన్నర్స్ ని సైమా సత్కరించడం అభినందనీయం

## SIIMA 2025 గ్రాండ్ ప్రెస్ మీట్ లో నిర్మాత అల్లు అరవింద్

ప్రతిష్ఠాత్మక 'సైమా' 2025 (SIIMA సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) అవార్డ్స్ వేడుక సెప్టెంబరు 5, 6 తేదీల్లో దుబాయ్ లో అంగరంగవైభవంగా జరగనుంది. ఈ వేడుకలకు సంబంధించిన ప్రెస్ మీట్ హైదరాబాద్ లో గ్రాండ్ గా జరిగింది.

ఈ సందర్భంగా నేషనల్ అవార్డ్ విజేతలైన దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి(భగవంత్ కేసరి), దర్శకుడు సాయి రాజేష్, సింగర్ రోహిత్ (బేబీ) దర్శకుడు ప్రశాంత్ వర్మ, విజువల్ ఎఫెక్ట్స్ వెంకట్ (హనుమాన్)లని సైమా ఘనంగా సత్కరించింది



ప్రెస్ మీట్ లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. విష్ణు, బృందాకి కంగ్రాజులేషన్స్ .12 ఏళ్లుగా ఈ వేడుకని విజయవంతంగా నిర్వహిస్తూ ఇప్పుడు 13వ ఎడిషన్ కి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. తెలుగు పరిశ్రమకు ఏడు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. ఇండస్ట్రీ స్పందించక ముందే సైమా వారు స్పందించి వారందరినీ ఒక స్టేజి మీద తీసుకొచ్చి సత్కరించాలని అనుకోవడం నిజంగా అభినందనీయం. ఈ సందర్భంగా నేషనల్ అవార్డు విజేతలు అందరికీ అభినందనలు. నిజంగా దీన్ని ఒక పండగ లాగా జరుపుకోవాలి. సైమా దీన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళుతున్నం దుకు వారికి మరోసారి కంగ్రాచ్యులేషన్స్.

డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ... అందరికి నమస్కారం. భగవత్ కేసరి నా కెరీర్ లో చాలా స్పెషల్ ఫిలిం. సినిమాకి జాతి స్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. నేషనల్ అవార్డు కమిటీకి జ్యూరీకి థాంక్యూ. సినిమాని నిర్మించిన సాహూ గారపాటి గారికి, పాయింట్ ని ఒప్పుకున్న మా బాలకృష్ణ గారికి ధన్యవాదాలు. సైమా విష్ణు గారితో నాకు చాలా మంచి అనుబంధం ఉంది. నా ఫస్ట్ మూవీ పటాస్ సినిమాకి ఆయన అవార్డు ఇవ్వడం ఇప్పటికీ మర్చిపోలేను. ఆ ఫస్ట్ అవార్డు నాకు ఎప్పటికీ గుర్తుండి పోతుంది. లాస్ట్ ఇయర్ భగవంత్ కేసరి సినిమాకి బెస్ట్ ఫిల్మ్ కేటగిరీలో అవార్డు తీసుకున్నాను. ఆ అవార్డు తీసుకుంటున్న ప్పుడే విష్ణు గారు ఈ సినిమాకి నేషనల్ అవార్డు వస్తుందని వస్తుందని చెప్పారు. ఆయన అప్పుడే గెస్ చేశారు. థాంక్యూ విష్ణు గారు. సైమా అవార్డ్స్ ఒరిజినల్ కంటెంట్ ని బట్టి అవార్డు ఇస్తారు. ఈ విషయంలో సైమాకి హ్యాట్సాఫ్ చెప్పాలి. ఇది కేవలం అవార్డులు వేడుకే కాదు నాలుగు భాషల సినీ టాలెంట్ ని కనెక్ట్ చేస్తుంది. డిఫరెంట్ టాలెంట్స్ అన్నీ ఒక వేదిక మీద కలవడం చాలా బ్యూటిఫుల్ గా ఉంటుంది. చాలా అద్భుతంగా ఈవెంట్ ని సెలబ్రేట్ చేస్తారు. ఈ ఏడాది కూడా అద్భుతంగా జరగబోతుంది. ఈ సందర్భంగా నేషనల్ అవార్డ్స్ విజేతలంద రికీ అభినందనలు.

నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. విష్ణు గారికి బృందా గారికి సైమాకి థాంక్యూ సో మచ్. విష్ణు గారు ముందే చెప్పారు. ఈ సినిమాకి నేషనల్ అవార్డు వస్తుందని. సినిమాపై అంత నమ్మకం ఉంచినందుకు వారికి కృతజ్ఞతలు.

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. నేషనల్ అవార్డు వచ్చిన తర్వాత ఇది తొలి సత్కారం. అందరూ నేషనల్ విన్నర్స్ ని కలవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా విష్ణు గారికి బృందా గారికి సైమాకి ధన్యవాదాలు. అవార్డు వచ్చిన వారికే కాదు సినిమా కోసం పని చేసిన అందరికీ అభినందనలు తెలుపుతున్నాను. సైమా టాలెంట్ ని సెలబ్రేట్ చేసుకునే చాలా గొప్ప వేదిక. ఎన్నో గొప్ప సినిమాలు రావడానికి కారణం అవుతు న్నందుకు ఈవెంట్ ని ఇంత బాగా ఆర్గనైజ్ చేస్తున్నందుకు బృందా గారికి విష్ణు గారికి కంగ్రాజులేషన్స్.

డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. నేషనల్ అవార్డు వచ్చిన తర్వాత తొలి గుర్తింపు సైమా ఇచ్చిందే. విష్ణు గారికి బృందా గారికి థాంక్యూ. నా కెరీర్ లో పది అవార్డులు తీసుకుంటే అందులో ఎనిమిది అరవింద్ గారి చేతుల మీద తీసుకోవడం చాలా ఆనందంగా ఉంది. అందరికీ థాంక్యు.

హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సైమా అనేది మన సౌత్ ఇండియన్ సినిమాలకి నేషనల్ వైడ్ గా గుర్తింపు తెచ్చి పెట్టే అవార్డు వేడుక. నాకు సౌత్ ఇండియాలో ఉన్న దాదాపు 80% కోలాబరేషన్స్ సైమా వేడుక ద్వారానే వచ్చాయి. సైమా ప్రతి ఏడాది గొప్పగా ముందుకు వెళుతుంది. మన దేశంలో అవార్డు బ్రాండ్స్ చాలా తక్కువగా ఉంటాయి. అలా అందరికీ తెలిసిన ప్రెస్టీజియస్ అవార్డ్స్ లో సైమా ముందుంటుంది అది మన తెలుగు రాష్ట్రాల్లో పుట్టడం మనందరికీ ఆనందదా యకం. వేడుకలో పాలుపంచుకోవడం గర్వంగా భావిస్తున్నాను బృందా గారికి విష్ణు గారికి కంగ్రాజులేషన్స్ వేడుకల కోసం ఎదురుచూస్తున్నాను.

హీరోయిన్ వేదిక మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. సౌత్ ఇండియన్ టాలెంట్ ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది అవార్డు వేడుక మాత్రమే కాదు సెలబ్రేషన్స్ ఆఫ్ కల్చర్. విష్ణు గారు బృందా గారికి కంగ్రాచ్యులే షన్స్. ఈ ఏడాది నేను పెర్ఫార్మ్ చేస్తున్నాను.

హీరోయిన్ ఫారియా అబ్దుల్లా మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. చాలా ఎక్సైటెడ్ గా ఉన్నాము. దుబాయ్ లో సినిమాని సెలబ్రేట్ చేయడం మోస్ట్ ఎక్సైటింగ్ థింగ్.

హీరోయిన్ మంచు లక్ష్మి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సైమా13వ ఎడిషన్ ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. విష్ణు, బృందా కి కంగ్రాచ్యులేషన్స్. వారి వల్లే సైమా ఎంత గ్రాండ్ సక్సెస్ అయింది. సంక్రాంతి దీపావళి లాగానే సైమా అనేది మాకు ఒక పండుగ. నాలుగు భాషల సినీ టాలెంట్ కి ఒక వేదిక పైకి తీసుకొచ్చి సెలబ్రేట్ చేయడం అనేది చాలా గొప్ప విషయం.

సైమా చైర్ పర్సన్ బృందా మాట్లాడుతూ అందరికి నమస్కారం. మరో రీయూనియన్ కి సైనా సిద్ధమైంది. 13 ఏళ్లంటే లాంగ్ జర్నీ. చాలా బ్యూటిఫుల్ మెమోరీస్ మైల్ స్టోన్స్ ఉన్నాయి. ఇండస్ట్రీ ఫ్రెండ్స్, స్టార్స్ సపోర్ట్ లేకపోతే ఈ జర్నీ పాసిబుల్ అయ్యేది కాదు. వారి వల్లే సైమా ప్రతి ఏడాది ఇంకా అద్భుతంగా ముందుకు కొనసాగుతోంది. మమ్మల్ని గొప్పగా బిలీవ్ చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. సైమా కేవలం అవార్డు వేడుక కాదు. టాలెంట్ ని కల్చర్ ని సెలబ్రేట్ చేసుకునే గ్లోబల్ స్టేజ్. ప్రతి ఏడాది మేము కొత్త బెంచ్ మార్క్ ని సెట్ చేస్తున్నాము. 13వ ఎడిషన్ కి చేరుకోవడం చాలా ఆనందంగా ఉంది. సెప్టెంబర్ 5, 6న దుబాయ్ లో కలుద్దాం'అన్నారు.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756